ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -161 పేజీలు - 08 వెల - 04/- బుధవారం 2 ఏప్రిల్ 2025

# ప్రజలే ముందు..

## కొత్తగొల్లపాలెంలో పెన్షన్లను పంపిణీ కార్యక్రమంలో చంద్రబాబు

- అందుకే నేరుగా పేదలకు పెన్షన్ల పంపిణీ
- తెలంగాణ కంటే ఎపిలో పెన్షన్లు ఎక్కువ
- గతంలో బటన్ నొక్కిన దానికంటే పెన్షన్ డబ్బులే మిన్న
- పదిలక్షల కోట్ల అప్ప వారసత్వంగా వచ్చిపడింది



**బాపట్ల, ,ఏప్రిల్ 01, ఆంధ్ర ప్రగతి :** ప్రజలే ముందు.. ఆ తర్వాతే మిగతా పనులు అని స్పష్టం సిఎం చంద్రబాబు నాయుడు చేశారు. గతంలో బటన్ నొక్కామని చెప్పారు.. మీ బటన్లు అన్నీ నా పెన్షన్‌తో సమానం. ప్రజా సేవల పేరుతో పెన్షన్ ఇచ్చే కార్యక్రమం చేపట్టా. ముందుండి నడిపించాలనే క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నా. పెన్షన్లు ఇచ్చేటప్పుడు గౌరవంగా ఇవ్వాలి. ధనిక రాష్ట్రమైన తెలంగాణలో ఏపీ కంటే తక్కువ పెన్షన్లని అని తెలిపారు. మంగళవారం బాపట్ల జిల్లాలో పర్యటించిన సిఎం చినగంజాం మండలం కొత్తగొల్లపాలెంలో పెన్షన్లను పంపిణీ చేశారు. మిగతాది 2లో...

# 2026 నాటికి నక్సలిజం నిర్మూలనే లక్ష్యం

### నక్సల్స్ ప్రభావిత జిల్లాల సంఖ్య ఆరుకు చేరిక

### హోంమంత్రి అమిత్ షా వెల్లడి



న్యూఢిల్లీ, ఆంధ్ర ప్రగతి
2026 నాటికి దేశంలో నక్సలిజాన్ని మోదీ ప్రభుత్వం పూర్తిగా నిర్మూలిస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. దేశంలో ప్రస్తుతం నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 నుంచి ఆరుకు తగ్గినట్లు వెల్లడించారు. నక్సల్ రహిత భారత్‌ను నిర్మించే దిశగా మనం మరో మైలు రాయిని చేరుకున్నామన్నారు. ఛత్తీస్‌గఢ్ అడవుల్లో గత కొన్ని రోజులుగా వరుస ఎన్‌కౌంటర్‌లు చోటు- చేసుకుంటున్న విషయం తెలిసిందే. మిగతాది 2లో...

# నేడు పార్లమెంట్ ముందుకు వక్ఫ్ బిల్లు

- సాధారణ మెజార్టీతో గట్టెక్కే చాన్స్ బిల్లును వ్యతిరేకిస్తున్న కాంగ్రెస్
- పార్లమెంట్‌కు హాజరు కావాలని ఎన్‌డిఎ ఎంపిలకు ఆదేశం




న్యూఢిల్లీ,ఏప్రిల్ 01 ఆంధ్ర ప్రగతి
దేశ వ్యాప్తంగా చర్చంతా వక్ఫ్ బిల్లుపై జరుగుతున్న వేళ బుధవారం పార్లమెంట్ ముందుకు ఈ బిల్లు రానుంది. ఎన్‌డిఎకు ఉన్న బలం దృష్ట్యా ఈ బిల్లు ఆమోదం పొందుతుందని అంచనా వేస్తున్నారు. బిల్లు రానున్న క్రమంలో ఎన్‌డిఎ ఎంపిలంతా తప్పకుండా పార్లమెంట్‌కు హాజరు కావాలని ఆదేశాలు వెళ్లాయి. మిగతాది 2లో...

### స్థానిక సంస్థల ప్రతినిధులతో

# నేడు జగన్‌భేటీ

### రాజకీయంగా గట్టిగా నిలబడ్డ వారికి అభినందన



**అమరావతి,,ఏప్రిల్ 01, ఆంధ్ర ప్రగతి :**ఆంధ్రప్రదేశ్‌లో జడ్పీలు, ఎంపీపీలు, మున్సిపల్ కార్పొరేషన్లు.. ఇలా పలు చోట్ల అవిశ్వాస తీర్మానాలు పెట్టడం.. అందులో మెజార్టీ సాధించినవారు విజయం సాధించారు.. అయితే, కూటమి ప్రభుత్వం కేసులు, వేధింపులు, ప్రలోభాలతో కొన్నింటిని కైవసం చేసుకుందని వైసీపీ నేతలు విమర్శిస్తున్నారు.. అయితే, అధికార కూటమి పార్టీల వేధింపులను తట్టుకుని నిలబడిన ప్రజాప్రతినిధులతో మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సమావేశం కాబోతున్నారు. బుధవారం తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో.. వైసీపీకి చెందిన స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులతో జగన్ ప్రత్యేకంగా భేటీకాబోతున్నారు.. రాష్ట్రంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో పార్టీ తరపున గట్టిగా నిలబడిన ప్రజా ప్రతినిధులను ఈ సందర్భంగా అభినందించనున్నారు వైఎస్ జగన్.. కేసులు పెట్టి వేధించినా.. ఇబ్బందులను గట్టిగా ఎదుర్కొని.. పార్టీ కోసం నిలబడి పోరాడిన వారి అంకితభావాన్ని గుర్తిస్తూ మిగతాది 2లో...

# ఢిల్లీ చేరుకున్న చిలీ అధ్యక్షుడు

### ప్రధాని మోడీతో భేటీ



న్యూఢిల్లీ,,ఏప్రిల్ 01, ఆంధ్ర ప్రగతి :
చిలీ అధ్యక్షుడు గాబ్రియేల్ బోరిక్ ఫాంట్ భారత్ పర్యటనలో భాగంగా ఢిల్లీకి చేరుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో భారత ప్రధాని మోడీని ఆయన కలిశారు. ఇరు దేశాల నేతలు ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారని భారత విదేశాంగ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ వెల్లడించారు.కాగా, భారత్ పర్యటనలో భాగంగా ఫాంట్ ఢిల్లీలోని మహాత్మాగాంధీ రాజ్‌ఘాట్‌కు చేరుకుని గాంధీజీకి నివాళులర్పించారు.

# ఎటిఎం కార్డు సైజులో రేషన్ కార్డు

- కెవైసీ ప్రక్రియ ముగిసాక కొత్త కార్డులు జారీ
- పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్



**అమరావతి,,ఏప్రిల్ 01, ఆంధ్ర ప్రగతి :**ఈ ఏడాది మే నుంచి ఏటీఎం కార్డు సైజులో కొత్త రేషన్ కార్డులు జారీ చేయబోతున్నామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఏప్రిల్ 30వ తేదీతో ఈ కేవైసీ పక్రియ పూర్తి అయిన వెంటనే కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 44 వేల 394 ప్రభుత్వ పాఠశాలలకు సూపర్ ఫైన్ బియ్యాన్ని మధ్యాహ్న భోజనానికి సరఫరా చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. మంగళవారం మంత్రి నాదెండ్ల మనోహర్ సచివాలయంలో మాట్లాడుతూ. మిగతాది 2లో...

# ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సంజయ్ కు సుప్రీంకోర్టు నోటీసులు



- ఫైర్ డిపార్ట్ మెంట్ డీజీగా ఉన్నప్పుడు
- సంజయ్ అవినీతికి పాల్పడ్డారంటూ కేసు
- నివేదిక ఆధారంగా సంజయ్ ను సస్పెండ్ చేసిన ప్రభుత్వం
- సంజయ్ కు ముందస్తు బెయిల్ మంజూరు చేసిన హైకోర్టు
- సుప్రీంకోర్టులో సవాల్ చేసిన ఏపీ ప్రభుత్వం

అమరావతి, ఏప్రిల్ 01, ఆంధ్ర ప్రగతి :
ఏపీ సీఐడీ చీఫ్ సంజయ్ కుమార్ కు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఇంతకు ముందు అగ్నిమాపక విభాగంలో డీజీగా పనిచేసిన సమయంలో ఆయన అవినీతికి పాల్పడ్డారంటూ కూటమి ప్రభుత్వంలో కేసు నమోదు అయింది. ఈ కేసులో సంజయ్ కు ఏపీ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. హైకోర్టు బెయిల్ మంజూరు చేయడాన్ని ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఈ పిటిషన్ ను జస్టిస్ అమానుతుల్లా, జస్టిస్ పీకే మిశ్రాలతో కూడిన ధర్మాసనం ఈరోజు విచారించిందిమిగతాది 2లో...

# హెచ్‌సీయూపరిస్థితులపై సీఎం రేవంత్‌రెడ్డి ఆరా


- కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై మంత్రులతో చర్చించిన సీఎం రేవంత్
- 400 ఎకరాల భూమిపై ప్రభుత్వం, హెచ్‌సీయూ మధ్య వివాదం
- అందుబాటులో ఉన్న మంత్రులతో ముఖ్యమంత్రి సమావేశం
- తాజా పరిస్థితులపై ఆరా తీసిన ముఖ్యమంత్రి



2లో

# కాంగ్రెస్ పాలన వింతగా ఉంది

- రజతోత్సవ సభకు జనం ఆతృతతో ఎదురు చూస్తున్నారన్న కేసీఆర్
- బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలి వస్తారని వ్యాఖ్య
- ఎల్కతుర్తిలో బహిరంగ సభకు భూమి పూజ చేయనున్నట్లు వెల్లడి



హైదరాబాద్,ఏప్రిల్ 01, ఆంధ్ర ప్రగతి :
కాంగ్రెస్ పాలన విచిత్రంగా ఉందని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర రావు అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ నేతలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బీఆర్ఎస్ రజతోత్సవ సభ కోసం ప్రజలు ఆతృతగా ఎదురు చూస్తున్నారని తెలిపారు. పార్టీ బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తారని చెప్పారు.రేపు మధ్యాహ్నం ఒంటి గంటకు ఎల్కతుర్తిలో బహిరంగ సభకు భూమి పూజ చేయనున్నట్లు ఆయన తెలిపారు. మిగతాది 2లో...

# ప్రజలే ముందు..తరవాతే మిగతా పనులు




(మొదటి పేజీ తరువాయి)

లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందించిన ముఖ్యమంత్రి.. లబ్ధిదారుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొత్తగొల్లపాలెం ప్రజావేదిక సభలో చంద్రబాబు మాట్లాడుతూ... ప్రజలే ముందు.. ఆ తర్వాతే మిగతా పనులు అని స్పష్టం చేశారు. పెంచిన పింఛన్లను గత ఏప్రిల్ నుంచే అమలు చేస్తున్నాం. దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్లు ఇస్తున్నాం. కోటిన్నర కుటుంబాలకు గానూ 64 లక్షల మందికి పింఛన్లు అందజేస్తున్నాం. కొందరికి సంపాదించే దానికంటే ఎక్కువ ఆదాయం వస్తోంది. పింఛన్ల పంపిణీ కోసం ఏడాదికి రూ.33,100 కోట్లు ఖర్చవుతోంది. ఒకప్పుడు నొక్కిన బటన్లన్నీ నేను ఇచ్చే పింఛన్లతో సమానం. పింఛన్ల రూపంలో నెలకు రూ.2,722 కోట్లు ఖర్చు చేస్తున్నాం. గతంలో ఒక నెల పింఛన్ తీసుకోకపోతే ఆ డబ్బు వచ్చే పరిస్థితి లేదు. ఒక నెల తీసుకోకపోతే.. రెండు లేదా మూడో నెల తీసుకునే అవకాశం ఇచ్చాం. రెండు నెలలు పింఛన్లు తీసుకోని వారు 93,300 మంది ఉన్నారు. మిగుల్చు కోవాలంటే నెలకు రూ.76 కోట్లు ప్రభుత్వానికి మిగులుతుంది. పేదలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో అదనంగా రూ.76 కోట్లు ఇస్తున్నాం. పేదరికం లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ కఅషి చేయాలని సిఎం వివరించారు. కొత్తగొల్లపాలెం టీడీపీకి కంచుకోట అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మళ్లీ అమరావతిని గాడిన పెట్టామని తెలిపారు. అక్కడ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. విశాఖ స్టీల్ కూడా గాడిలో పడిందన్నారు. విశాఖ ఉక్కుకు రూ.11 వేల కోట్లు నిధులు తెచ్చామన్నారు. విశాఖకు రైల్వే జోన్ కూడా వచ్చిందన్నారు. ఈనెలలోనే డీఎస్సీ పూర్తి చేసి జూన్‌లోగా టీచర్ల నియామకాలు చేపడతామన్నారు. ఉద్యోగులు ప్రజా సేవలో బాగా పని చేస్తున్నారని అన్నారు. తాను ఏం సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నానని విమర్శించే వాళ్ళు కళ్లు తెరిచి చూడాలని అన్నారు. 2027కి పోలవరం పూర్తి చేసి నదులు అనుసంధానం చేస్తామని సీఎం స్పష్టం చేశారు. 2029కి ఏపీలో జీరో పావర్టీ చూడాలనేది తన లక్ష్యమన్నారు. వారసత్వంగా అప్పు వచ్చిందని.. రూ.10 లక్షల కోట్లు అప్పు ఉందని వెల్లడించారు. సంక్షేమం, అభివృద్ధి సమానంగా చేస్తానన్నారు. తల్లికి వందనం మేలో ఇస్తామని ప్రకటించారు. ఎందరు పిల్లలు ఉంటే.. అంతమందికి తల్లికి వందనం ఇస్తామన్నారు. నాలుగు నెలలకు ఒకసారి ఉచితంగా గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు. రైతుల పంటలకు గిట్టు-బాటు- ధర ఇస్తామని చెప్పారు. మే, జూన్‌లో వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ.20 వేలు ఇస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరికి పని కల్పిస్తామని చెప్పారు. వ్యవసాయంలో మోడరైజేషన్ తీసుకువస్తామన్నారు. రాష్ట్ర ప్రజల కోసం డబ్బు సంపాదిస్తానని చెప్పారు.అంబేద్కర్ షెడ్యూల్ కులంలో పుట్టిన 12వ సంతానమని.. లండన్‌లో అంబేద్కర్ చదువుకోడానికి బరోడా రాజు సాయం చేశారన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం రాసే స్థాయికి ఎదిగారన్నారు. అబ్దుల్ కలామ్‌కు అయ్యర్ అనే వ్యక్తి ఆపన్న హస్తం అందించారని చెప్పుకొచ్చారు. కలాం చరిత్రలో నిలిచిపోయారన్నారు. డ్వాక్రా సంఘాలకు పొదుపు నేర్పించారని.. ఇప్పుడు వారి వద్ద రూ.35 వేల కోట్లు పొదుపు డబ్బులు ఉన్నాయని తెలిపారు. సెల్‌ఫోన్ నిత్యావసర వస్తువుగా మారిందన్నారు. గతంలో తాను సెల్‌ఫోన్ గురించి చెబితే అందరూ నవ్వారన్నారు. పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇస్తామన్నారు. ఐదేళ్లలో ఇళ్లులేని అందరికీ ఇళ్లు కట్టిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చాక చాలా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. రాజధాని అమరావతిని గాడిలో పెట్టాం. అక్కడ పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. రాజధాని అభివృద్ధి చెందితే ఆదాయం వస్తుంది. దాని ద్వారా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అందించేందుకు అవకాశం కలుగుతుంది. మూడు నాలుగేళ్లలో మళ్లీ అమరావతికి పూర్వ వైభవం తీసుకొచ్చే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల మరమ్మతుల చేపట్టాం. మిగిలిన చోట కూడా పూర్తిచేస్తాం అని చంద్రబాబు అన్నారు.

# 2026 నాటికి నక్సలిజం నిర్మూలనే లక్ష్యం

## నక్సల్స్ ప్రభావిత జిల్లాల సంఖ్య ఆరుకు చేరిక

## హోంమంత్రి అమిత్ షా వెల్లడి

(మొదటి పేజీ తరువాయి)

2026 నాటికి దేశంలో నక్సలిజాన్ని మోదీ ప్రభుత్వం పూర్తిగా నిర్మూలిస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. దేశంలో ప్రస్తుతం నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 నుంచి ఆరుకు తగ్గినట్లు వెల్లడించారు. నక్సల్ రహిత భారత్‌ను నిర్మించే దిశగా మనం మరో మైలు రాయిని చేరుకున్నామన్నారు. ఛత్తీస్‌గఢ్ అడవుల్లో గత కొన్ని రోజులుగా వరుస ఎన్‌కౌంటర్‌లు చోటు-చేసుకుంటున్న విషయం తెలిసిందే. నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌లో భాగంగా భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు చోటు చేసుకుంటున్నాయి. ఈ కాల్పుల్లో అనేక మంది మావోలు హతమవుతున్నారు. ఈ నేపథ్యంలో మావోయిస్టుల ఏరివేతపై అమిత్ షా తాజాగా స్పందించారు. దేశంలో నక్సలిజాన్ని అంతం చేసేందుకు ఎన్డీయే ప్రభుత్వం కఠినమైన విధానాన్ని అవలంభిస్తున్నట్లు చెప్పారు. దేశంలో మావోయిస్టుల హింస, భావజాలాన్ని నిర్మూలించి శాంతిని నెలకొల్పాలని ప్రధాని మోదీ నిర్ణయించుకున్నారని.. ఇందులో భాగంగా సురక్షిత భారత్‌ను నిర్మించడానికి తాము కృషి చేస్తున్నామని అన్నారు. భారత్‌లో నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 నుంచి ఆరుకు తగ్గాయి. తద్వారా కొత్త మైలురాయిని సాధించాం. మోదీ ప్రభుత్వం నక్సలిజం పట్ల కఠినమైన విధానాన్ని అవలంబిస్తోంది. మావోయిస్టుల హింస, భావజాలాన్ని నిర్మూలించి శాంతిని నెలకొల్పాలని ప్రధాని మోదీ నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా సురక్షిత భారత్‌ను నిర్మించడానికి కృషి చేస్తున్నాము. 2026 మార్చినాటికి నక్సలిజాన్ని పూర్తిగా అంతం చేస్తాం' అని అమిత్ షా వ్యాఖ్యానించారు. హోంమంత్రిత్వ శాఖ రూపొందించిన నివేదికల ప్రకారం.. దేశంలో నక్సల్స్ ప్రభావిత జిల్లాలు 12 ఉన్నాయి. అధికారిక రికార్డుల ప్రకారం..2015లో ఇవి 35 ఉండగా..2018 నాటికి 30కి తగ్గాయి. 2021నాటికి 25కు వచ్చాయి. తాజాగా వాటి సంఖ్య 6కు చేరింది. మరోవైపు రాష్ట్రంలో నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలను సమీక్షించేందుకు అమిత్ షా ఈనెల 4, 5 తేదీల్లో ఛత్తీస్‌గఢ్‌లో పర్యటించ నున్నారు. ఈ సందర్భంగా ఉన్నతస్థాయి సమావేశాలు నిర్వహించనున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ కార్యకలాపాలను సమీక్షించనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అనంతరం షా ఏప్రిల్ 7, 8 తేదీల్లో జమ్ముకశ్మీర్‌లో కూడా పర్యటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# నేడు పార్లమెంట్ ముందుకు వక్ఫ్ బిల్లు

(మొదటి పేజీ తరువాయి)

ఓ వర్గం ఈ బిల్లును వ్యతిరేకిస్తుండగా కేంద్ర ప్రభుత్వం మాత్రం ఇది ఎవరికి వ్యతిరేకం కాదని, అందరికీ సమన్యాయం చేసేందుకే వక్ఫ్ చట్టంలో మార్పులు తీసుకొస్తున్నామని చెబుతోంది. ఇప్పటికే గత ఏడాది ఈ బిల్లును లోక్‌సభ ముందుకు కేంద్రప్రభుత్వం తీసుకొచ్చింది. దీనిపై సమగ్రంగా చర్చ జరగాలని మిగతా రాజకీయ పార్టీలు కోరడంతో చివరకు జాయింట్ పార్లమెంటరీ కమిటీకి ఈ బిల్లును లోక్‌సభ నివేదించింది. జేపీసీ వివిధ పార్టీలతో చర్చల అనంతరం
నివేదికను ప్రభుత్వానికి సమర్పించగా ఏప్రియల్ 2వ తేదీన కేంద్రం మరోసారి లోక్‌సభ ముందుకు వక్ఫ్ బిల్లును ఆమోదం కోసం ప్రవేశపెట్టనుంది. ఈ బిల్లును ఆమోదింపచేసుకోవడం ప్రభుత్వానికి సవాలుగా మారింది. ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ్ చట్టంలో సవరణలను ఆమోదింపజేసుకోవడం కేంద్రంలోని ఎన్డీయే సర్కార్ తీవ్ర కృషి చేస్తోంది. బుధవారం బిల్లు పార్లమెంట్ ముందుకు రాబోతున్న క్రమంలో ప్రభుత్వం దీనిని పాస్ చేయించుకునేందుకు సిద్దంగా ఉంది. కేంద్రప్రభుత్వం 2024లో వక్ఫ్ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టింది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఈ బిల్లను ప్రవేశపెట్టగా ప్రతిపక్షాల తీవ్ర నిరసనల నేపథ్యంలో జేపీసీకి పంపేందుకు ప్రభుత్వం ఓకే చెప్పింది. దీంతో బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ నేతృత్వంలోని జాయింట్ పార్లమెంటరీ కమిటీ ముందుకు ఈ బిల్లును పంపగా.. వివిధ పార్టీలు, మత సంస్థలు, ప్రముఖ వ్యక్తులతో సుదీర్ఘ చర్చల తర్వాత వక్ఫ్ బిల్లు ముసాయిదాను జేపీసీ రూపొందించింది. వక్ఫ్ బిల్లుపై చర్చల సందర్భంగా నిర్వహించిన సమావేశాల్లో ఉద్రిక్తతలు నెలకొన్న సందర్భాలు చూశాం. ఈ పరిస్థితుల్లో వక్ఫ్ బిల్లును పార్లమెంట్ ఆమోదం పొందుతుందా అనే ఉత్కంఠ నెలకొంది. లోక్‌సభలో ప్రస్తుతం ఎన్నికైన సభ్యుల సంఖ్య 543 కాగా వీరిలో స్పీకర్‌ను మినహాయిస్తే ఓటింగ్‌లో పాల్గొనేవారి సంఖ్య 542. వీరిలో బీజేపీ సంఖ్యా బలం 240, మిత్రపక్షాలతో కలిపి ఎన్డీయే ఎంపీల సంఖ్య 294. లోక్‌సభలో ఏదైనా బిల్లు ఆమోదించాలంటే 272 మంది సభ్యుల సాధారణ మెజార్టీ అవసరం కావడంతో లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందడం పెద్ద కష్టమేమీ కాదు. ప్రతిపక్షాల విషయానికొస్తే కాంగ్రెస్‌కు గరిష్టంగా 99 మంది ఎంపీలు ఉండగా ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాలతో కలిపి వారి బలం 233. ఎన్డీయే, ఇండియా కూటమిలో భాగస్వామ్యం కాని కొందరు ఎంపీలున్నారు. వీరు ఎవరికి మద్దతు ఇస్తారనేది ఆసక్తికరంగా మారింది. అదే రాజ్యసభలో పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. ప్రస్తుతం ఎగువసభలో సంఖ్యాబలం 236 వీరిలో బీజేపీకి చెందిన రాజ్యసభ సభ్యులు 98 మంది. ఎన్డీయే భాగస్వామ్య పక్షాలతో కలిపితే వీరి సంఖ్య 115. ఆరుగురు నామినేటెడ్ సభ్యులను కలుపుకుంటే ఎన్డీయే బలం 121 అవుతుంది. రాజ్యసభలో ఈ బిల్లును ఆమోదించాలంటే 119 మంది సభ్యులు అవసరం. ఈ పరిస్థితుల్లో సాధారణ మెజార్టీతో పోల్చుకుంటే ఇద్దరు సభ్యుల బలం ఎక్కువగా ఉంది. విపక్షాలకు సంబంధించి కాంగ్రెస్ నుంచి 27మంది రాజ్యసభ సభ్యులు ఉండగా ఇండియా కూటమి నుంచి 85 మంది ఉన్నారు. మరోవైపు వైసీపీ నుంచి ప్రస్తుతం ఏడుగురు రాజ్యసభ సభ్యులు ఉండగా, బీజేడీ నుంచి మరో ఏడుగురు, అన్నాడీఎంకే నుంచి నలుగురు సభ్యులు ఉన్నారు. ఏ కూటమిలో భాగస్వాం÷-మ్య కాని మరో ముగ్గురు సభ్యులు ఉన్నారు. వీరంతా వక్ఫ్ బిల్లుకు అనుకూలంగా ఓటు- వేస్తారా.. వ్యతిరేకంగా ఓటు- వేస్తారా అనేది చూడాల్సి ఉంది. వక్ఫ్ బిల్లుపై చర్చా సమయం, పార్టీలకు సంఖ్యాబలం ఆధారంగా సమయం కేటాయింపుపై చర్చించేందుకు స్పీకర్ బీఏసీ సమావేశానికి పిలుపునివ్వగా విపక్షాలు ఈ సమావేశాన్ని బహిష్కరించాయి. వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తూ సమావేశం నుంచి కాంగ్రెస్ వాకౌట్ చేసింది.

# వంశీ రిమాండ్ 15 వరకు పొడిగింపు



అమరావతి, **ఏప్రిల్ 01, ఆంధ్ర ప్రగతి** :వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ కేసులో ఈ రోజు కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి.. వల్లభనేని వంశీ రిమాండ్‌ను జిల్లా కోర్టు పొడిగించింది.. ఆత్కురులో 9 ఎకరాలు కబ్జా చేసేందుకు ప్రయత్నించారని నమోదైన కేసులో వల్లభనేని వంశీకి రిమాండ్ పొడిగించింది. వంశీ రిమాండ్‌ను ఈ నెల 15వ తేదీ వరకు పొడిగిస్తున్నట్టు- ప్రకటించింది.. మరోవైపు, వల్లభనేని వంశీ బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా వేసింది.. గన్నవరంలో సీతామహాలక్ష్మి అనే మహిళ స్థలం కబ్జా చేశారన్న కేసులో బెయిల్ ఇవ్వాలని వంశీ పిటిషన్ దాఖలు చేయగా.. విచారణ గురువారానికి వాయిదా వేసింది.. మరోవైపు.. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో ఏ1గా ఉన్న వంశీ ప్రధాన అనుచరుడు రంగాను సీఐడీ కస్టడీకి ఇచ్చింది న్యాయస్థానం.. దీంతో, బుధవారం నుంచి మూడు రోజుల పాటు రంగను సీఐడీ అధికారులు విచారించనున్నారు.. మూడు రోజుల పాటు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విచారణకు అనుమతి ఇచ్చింది కోర్టు.. కాగా, ఇదే కేసులో ఏ71గా మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఉన్నారు,

# ఎటిఎం కార్డు సైజులో రేషన్ కార్డు

.(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం ఉన్న ఫ్యామిలీ రేషన్ కార్డునే సైజు తగ్గించి అన్ని వివరాలతో జారీ చేయనున్నామని స్పష్టం చేశారు. కొత్త కార్డుల జారీ సమయంలోనే కుటుంబ సభ్యుల జోడింపు, తొలగింపు, స్ప్లిట్ కార్డుల కోసం ఆప్షన్లు ఇస్తామని తెలిపారు. క్యూఆర్ కోడ్ లాంటి భద్రతా ఫీచర్లతో కొత్త రేషన్ కార్డులు జారీ అవుతాయని అన్నారు. గత జగన్ ప్రభుత్వంలా ఎక్కడా వ్యక్తుల బొమ్మలు రేషన్ కార్డుపై ఉండబోవని స్పష్టం చేశారు. ఈ కేవైసీ పూర్తి అయిన తర్వాత ఎంతమందికి కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలో స్పష్టత వస్తుందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. మంగళవారం నుంచి దీపం 2 రెండో విడత సిలిండర్ బుకింగ్ ప్రారంభమైందని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. కొత్తగా 2 లక్షల మంది గ్యాస్ కనెక్షన్లు తీసుకున్నట్లు- చమురు కంపెనీలు తెలిపాయని అన్నారు. ఖరీఫ్ సీజన్‌లో 35 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. రైతుకు ఒక భరోసా ఇస్తూ వారికి 24 గంటల్లోపు వారి ఖాతాల్లో నగదు జమ చేశామని అన్నారు. రూ.8 వేల 279 కోట్లు ధాన్యం కొనుగోలు చెల్లింపులు చేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. 5 గోదాముల్లో మధ్యాహ్న భోజన పథకానికి వినియోగించే బియ్యం నిల్వ చేసి ప్యాకింగ్ చేయిస్తున్నామని తెలిపారు. రబీలోనూ ఖరీఫ్ బియ్యం కొనుగోలు కొనసాగుతుందని చెప్పారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కఠినంగానే వ్యవహరిస్తున్నామని అన్నారు. పీడీ యాక్టులోనూ రేషన్ బియ్యం స్మగ్లింగ్‌ను చేర్చామని తెలిపారు. గత జగన్ ప్రభుత్వం రూ.1600 కోట్లతో ఎండీయూలు కొనుగోలు చేసి దుర్వినియోగం చేసిందని ఆరోపణలు చేశారు. ఎండీయూల కొనుగోలు ఓ పెద్ద కుంభకోణమని షాకింగ్ కామెంట్స్ చేశారు.దీనిపై విచారణ జరుగుతోందని.. త్వరలోనే ఓ నిర్ణయం ప్రకటిస్తామని స్పష్టం చేశారు. త జగన్ ప్రభుత్వంలో ధాన్యం కొనుగోళ్లలో కూడా అవినీతి జరిగిందని మంత్రి నాదెండ్ల మనోహర్ ఆరోపించారు. రైతులు ధాన్యాలను అమ్ముకునేందుకు మిల్లుల వద్ద పడిగావులు కాయాల్సి వచ్చే పరిస్థితి ఉందని అన్నారు. ధాన్యం కొనుగోళ్లల్లో వాట్సాప్ , జీపీఎస్‌లను సాంకేతికంగా ఉపయోగిస్తున్నామని తెలిపారు. రైతులే వారికి నచ్చిన మిల్లుల వద్ద ధాన్యం అమ్ముకునేలా అవకాశం కల్పించామని చెప్పారు. ఈ సీజన్‌లో చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేస్తామని మాటిచ్చారు. గత వైసీపీ ప్రభుత్వలో మాదిరిగా ధాన్యం కొనుగోలు చేయలేదని అన్నారు. రబీ సీజన్‌లో రైతులకు ఒక భరోసా కల్పిస్తూ ధాన్యం కొనుగోలుకు చర్యలు తీసుకున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. బీలో 13 లక్షలు 50 వేల మెట్రిక్ టన్నులు పంట వస్తుందని అంచనా వేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. సివిల్ స్లపై నుంచి 10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తామని తెలిపారు. ఏపీ వ్యాప్తంగా 2900 రైతు సహాయక కేంద్రాలు ఏర్పాటు- చేస్తామని హామీ ఇచ్చారు. 12 వేల మంది సిబ్బంది అందుబాటు-లో ఉంటారని స్పష్టం చేశారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా దీపం 2 పథకం అమలు చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు.

# ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సంజయ్ కు సుప్రీంకోర్టు నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

. వాదనల సందర్భంగా సంజయ్ బెయిల్ రద్దు చేయాలని ఏపీ ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టును కోరారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ కు కౌంటర్ దాఖలు చేయాలని సంజయ్ కు సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది. నాలుగు వారాల్లోగా సమాధానం చెప్పాలని ఆదేశించింది. తదుపరి విచారణను నెలాఖరుకు వాయిదా వేసింది.

వైసీపీ ప్రభుత్వ హయాంలో ఫైర్ డీజీగా విధులు నిర్వర్తిస్తున్న సమయంలో సంజయ్ అవినీతికి పాల్పడ్డారంటూ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ ప్రభుత్వానికి నివేదిక అందించింది. ఈ నివేదిక ఆధారంగా సంజయ్ పై కూటమి ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. ఆ తర్వాత నివేదికను ఏసీబీకి పంపించింది. ప్రాథమిక సాక్షాధారాలతో సంజయ్ పై ఏసీబీ కేసు నమోదు చేసింది.

# స్థానిక సంస్థల ప్రతినిధులతో నేడు జగన్‌భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ఈ సమావేశం నిర్వహించాలని వైఎస్ జగన్ నిర్ణయించారు.. ఈ సమావేశానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్, బాపట్ల జిల్లాలకు చెందిన 8 నియోజకవర్గాల్లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులు, పార్టీ మండల అధ్యక్షులతో పాటు-, కో-ఆప్షన్ సభ్యులు హాజరుకావాలని ఇప్పటికే సమాచారం అందించారు.. ఈ సమావేశంలో భవిష్యత్ కార్యాచరణపైనా దిశా నిర్దేశం చేయనున్నారు వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి..

# కాంగ్రెస్ పాలన వింతగా ఉంది

(మొదటి పేజీ తరువాయి)

సభకు వచ్చే జనానికి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు చేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. మార్పు కోరుకున్న రైతుల కళ్లల్లో కన్నీళ్లు మిగిలాయని ఆయన అన్నారు. రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని అన్నారు. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# హెచ్‌సీయూపరిస్థితులపై సీఎం రేవంత్‌రెడ్డి ఆరా

హైదరాబాద్,**ఏప్రిల్ 01, ఆంధ్ర ప్రగతి** : కంచ గచ్చిబౌలి ప్రాంతంలోని భూముల వ్యవహారంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులతో చర్చించారు. సుమారు 400 ఎకరాల భూములను పరిరక్షించాలని ప్రతిపక్షాలు, విద్యార్థి సంఘాలు, హెచ్‌సీయూ విద్యార్థులు నిరసనలు తెలుపుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి ఈ సమావేశం ఏర్పాటు చేశారు.సమావేశానికి అందుబాటులో ఉన్న మంత్రులు హాజరయ్యారు. వారి నుంచి ప్రస్తుత పరిస్థితులపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఇదిలా ఉండగా, కంచ గచ్చిబౌలి భూములపై హైకోర్టులో పిల్ దాఖలైంది. ఈ ప్రాంతాన్ని జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని వన ఫౌండేషన్ ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసింది. దీనిని అత్యవసరంగా విచారణకు స్వీకరించాలని ఫౌండేషన్ తరపు న్యాయవాది కోర్టును కోరారు. రేపు విచారణ చేపడతామని హైకోర్టు తెలిపింది.

# పేదరికం నిర్మూలన దిశగా మంత్రి లోకేశ్ అడుగులు...



అమరావతి, **,ఏప్రిల్ 01, ఆంధ్ర ప్రగతి :**
నారా లోకేశ్ హామీ మేరకు మంగళగిరి పేద ప్రజల కల నెరవేరబోతోంది. సార్వత్రిక ఎన్నికల్లో ప్రచార సమయంలో నారా లోకేశ్ తనను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారికి శాశ్వత హక్కు కల్పిస్తూ పట్టాలు అందజేసి, మంగళగిరి పేద ప్రజల దశాబ్దాల కల నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 91,413 ఓట్ల భారీ మెజారిటీతో మంగళగిరి ప్రజలు ఆయనను గెలిపించారు. గెలిచిన మొదటి రోజు నుంచే లోకేశ్ ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే దశగా కార్యాచరణ మొదలుపెట్టారు. ఎన్నికల ముందు ఆయన ఇచ్చిన హామీల్లో ప్రధానమైంది ఇళ్ల పట్టాల సమస్య. ఎన్నో ఏళ్లుగా పేద ప్రజలు ప్రభుత్వ భూముల్లో నివాసాలు ఏర్పాటు చేసుకొని నివసిస్తున్నారు. వారంతా తాము నివసిస్తున్న భూమిని, రెక్కల కష్టంతో నిర్మించుకున్న గూడుని క్రమబద్ధీకరించాలని ఏళ్లుగా డిమాండ్ చేస్తూనే ఉన్నారు. మంగళగిరి శాసనసభ్యుడిగా నారా లోకేశ్ పేదల పట్ల తనకు ఉన్న చిత్తశుద్ధిని కార్యాచరణలో పెట్టారు. గత పది నెలల్లో ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న ప్రజల వివరాల సేకరణ దగ్గర నుంచి వివిధ శాఖలతో సమన్వయం, పేద ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అధికారులే ఇళ్లకు వెళ్లి దరఖాస్తులు నింపడం వరకూ అన్నీ దశలను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. అత్యంత క్లిష్టమైన అటవీ భూములు, రైల్వే భూముల సమస్యను కూడా పట్టుదలగా తీసుకొని పరిష్కారం వైపు అడుగులు వేస్తున్నారు. మొదటి దశలో 3 వేల ఇళ్ల పట్టాల పంపిణీకి రంగం సిద్ధం చేశారు. ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారి భూమిని, వారు నిర్మించుకున్న ఇంటిని క్రమబద్ధీకరిస్తూ శాశ్వత హక్కు కల్పిస్తూ ఇంటి పట్టాలు అందజేయనున్నారు.

ఏప్రిల్ 3న మొదటి పట్టాను ఉండవల్లి గ్రామంలో నారా లోకేశ్ అందజేయనున్నారు. ఆయన స్వయంగా లబ్ధిదారుల నివాసానికి వెళ్లి పట్టా అందజేసి మన ఇల్లు-మన లోకేశ్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఏప్రిల్ 4 నుంచి మంగళగిరి డాన్ బాస్కో స్కూల్ ను అనుకొని ఉన్న ఖాళీ స్థలంలో ఏర్పాటు చేస్తున్న వేదికపై లబ్ధిదారులకు లోకేశ్ ఇళ్ల పట్టాలు అందజేయనున్నారు. ఏప్రిల్ 4న యర్రబాలెం, నీరుకొండ, కాజా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు ఇవ్వనున్నారు.

ఏప్రిల్ 7న పెనుమాక, ఉండవల్లి, ఇప్పటం, కొలనుకొండ, పద్మశాలి బజార్ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు పట్టాలు అందజేస్తారు. ఏప్రిల్ 8న రత్నాల చెరువు, మహానాడు-2కు చెందిన లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వనున్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

బుధవారం 2 ఏప్రిల్ 2025

# ఆర్.బి.ఐ ఏర్పాటు వెనుక భారతరత్న అంబేద్కర్ పాత్ర.!

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 01:** భారతదేశంలో ఏప్రిల్ ఒకటో తారీఖున 1935వ సంవత్సరంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేయడం జరిగింది. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తన పుస్తకం " ది ప్రాబ్లం ఆఫ్ ది రూపీ- ఇట్స్ ఆరిజిన్ అండ్ ఇట్స్ సొల్యూషన్" ఆధారంగా హీల్టన్ యంగ్ కమిషన్ రాయల్ కమిషన్ ఆన్ ఇండియన్ కరెన్సీ అండ్ ఫైనాన్స్ అని కూడా పిలుస్తారు. అయితే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆయన సమర్పించిన మార్గదర్శకాలకు అనుగుణంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భావన రూపొందించబడింది. అయితే దీనిని శాసనసభ ఆర్బీఐ చట్టం 1934 వ సంవత్సరంలో అనే పేరుతో ఆమోదించబడింది. దీని యొక్క అవసరము పనితీరు మరియు దాని యొక్క దృక్పథాన్ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ హిల్టన్ యంగ్ కమిషన్ ముందు ప్రదర్శించడం జరిగింది. భారత కరెన్సీ మరియు ఆర్థికం పై రాయల్ కమిషన్ ముందు ఆధారాలు మరియు రూపాయ సమస్య దాని మూలము మరియు దాని పరిష్కారము తదితర వాటిని ప్రతి ఒక్కరు చదవాలి. ఆయన సమర్పించిన మార్గదర్శకాలకు అనుగుణంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భావన రూపొందించబడినది.

### -రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటు వెనుక డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ యొక్క పాత్ర.

మనదేశంలో మేధావులు, ప్రజాస్వామ్యవాదులు, వివిధ రంగాల నిష్ణాతులు మనలో చాలామందికి బాధ కలిగించే విషయం ప్రతి ఒక్కరికి తెలుసు. ఏమిటంటే భారత కరెన్సీ పై మోహన్ దాస్ కరంచంద్ గాంధీ చిత్రము ఉంటుంది. అదేవిధంగా మన భారతదేశంలోని వీధుల గుండా నడుస్తూ మనం వెళుతూ ఉంటే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎస్బిఐ వీధి హోర్డింగులలో రవీంద్రనాథ్ ఠాగూర్ ను" ఈ దేశానికి బ్యాంకర్ గా చూపిస్తుంది." అసలు వీరిద్దరికీ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కి ఎలాంటి సంబంధం లేదు. ఈ దేశంలోని మెజార్టీ ప్రజలమైన 85% శాతం గల బహుజనులము ఆలోచించాలి. పై విషయాలు అందరికీ కూడా తెలుసు అయితే భారత కరెన్సీ, ఆర్థిక మరియు ఆర్థిక శాస్త్రానికి విశేషంగా చేసిన కృషి ఏమిటి? మరియు సైన్ పోస్టులపై లేదా భారత కరెన్సీ పై ఎవరు ఉండటానికి అర్హులు అని మనం ప్రతి ఒక్కరినీ దేశంలో అడగాలి. ఎందుకంటే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక గొప్ప ఆర్థికవేత్త ,రాజకీయవేత్త మరియు సామాజిక సంస్కర్త దళితులు మహిళలు కార్మికులపై సామాజిక వివక్షకు వ్యతిరేకంగా ఆయన చేసిన ప్రచారాలకు ప్రసిద్ధి చెందిన ప్రపంచ మేధావి అదేవిధంగా మెట్రిక్యులేషన్ ఉత్తీర్ణులై విదేశాలలో ఆర్థిక డాక్టరేట్ డిగ్రీ ని పొందిన మొట్టమొదటి భారతీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్. రిజర్వ్ బ్యాంక్ స్థాపనలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పాత్ర చాలా కీలకం బాబాసాహెబ్ భీమ్రావు అంబేద్కర్ రాసిన "ది ప్రాబ్లమ్స్ ఆఫ్ రూపీ" పుస్తకాన్ని రిఫరెన్స్ టెక్ట్ గా ఉపయోగించారు. హిల్టన్ యంగ్ కమిషన్ అని పిలువబడే రాయల్ కమిషన్ ఆన్ ఇండియన్ కరెన్సీ అండ్ ఫైనాన్స్ భారతదేశ పర్యటన సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన "ది ప్రాబ్లం ఆఫ్ ది రూపీ- ఇట్స్ ఆరిజిన్ అండ్ ఇట్ సొల్యూషన్" పుస్తకాన్ని గట్టిగా సిఫారసు చేసింది. ఈ పుస్తకము 1935 వ సంవత్సరంలో ఏప్రిల్ ఒకటవ తేదీన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టం 1934 వ సంవత్సరం ప్రకారం ఉనికిలోకి వచ్చిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపనకు పునాది వేసింది.

### -స్వాతంత్రానికి ముందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బ్యాంకు స్థాపన ముసాయిదాను కమిషన్కు సమర్పణ.

స్వాతంత్ర్యానికి ముందు 1926 వ సంవత్సరంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ "బ్యాంకు స్థాపన ముసాయిదాను" హీల్టన్ యంగ్ కమిషన్ ముందు సమర్పించారు. ఆర్థిక శాస్త్ర పరిశోధనకు ఆయన చేసిన కృషి ఉన్నప్పటికీ ఆ రంగాలలో డాక్టర్ అంబేద్కర్ గారు సాధించిన విజయాలు తరచుగా దెబ్బతింటున్నాయి. ఈ విషయాలను నోబెల్ గ్రహీత గుర్తు చేశారు. నిజానికి నోబెల్ బహుమతి గ్రహీత అమర్త్యసేను "డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని నా ఆర్థిక శాస్త్ర పితామహుడు" అని పిలిచారు. అయితే ప్రారంభంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధాన కేంద్ర కార్యాలయం కలకత్తాలో ఉండేది. మరియు తరువాత 1937 వ సంవత్సరంలో ముంబైకి మార్చబడినది. 1949 వ సంవత్సరంలో ప్రభుత్వ రంగ విభాగంగా మారడానికి ముందు ఇది ఒక ప్రైవేటు సంస్థ. ఆ నేపథ్యంలో హిల్టన్ యంగ్ కమిషన్ సందర్శించిన




సమయంలో కమిషన్ లోని ప్రతి సభ్యుని వద్ద డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన పుస్తకము కాపీ ప్రతి ఒక్కరి వద్ద ఉండేది. ఇది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థాపనలో ఆయన చేసిన ఘననీయమైన సహకారాన్ని హైలెట్ చేస్తుంది. అయితే 1923 వ సంవత్సరంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశానికి తిరిగి వచ్చిన తర్వాత సామాజిక మరియు రాజకీయ కృషి కారణంగా ఆర్థిక శాస్త్రానికి ఆయన చేసిన కృషి తరచుగా నేటికీ విస్మరించబడుతుంది. అయితే ప్రధానంగా ఆర్థిక అభివృద్ధిపై డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వెల్లడించిన అభిప్రాయాలు ఆయన సామాజిక మరియు రాజకీయ లక్ష్యంలో ముఖ్యమైన అంశం ఏమిటంటే ఆర్థిక అభివృద్ధి లేకుండా సామాజిక మరియు రాజకీయ భాగస్వామ్యం సాధ్యం కాదని ఆయన బలంగా నమ్మాడు. భారత కరెన్సీ, ద్రవ్యోల్బణం, మరియు మారకపు రెట్లు, భారతదేశ జాతీయ డివిడెండ్ బ్రిటిష్ ఇండియాలో ప్రాంతీయ ఆర్థిక అభివృద్ధి ప్రాచీన భారతీయ వాణిజ్యం మరియు తూర్పు ఇండియా కంపెనీ పరిపాలన మరియు ఆర్థికానికి సంబంధించిన అంశాలను డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రస్తావించినారు. ఆయన అంశాలపై పరిశోధన చేయడమే కాకుండా సమస్యలకు ఆచరణాత్మక పరిష్కారాలను కూడా అందించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఆర్థిక శాస్త్రం పై అవగాహన మరియు సహకారాన్ని ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ ఆర్థికవేత్తలు ప్రశంసించారు. ఆ మహానుభావుడు 1927 వ సంవత్సరంలో ఆర్థిక శాస్త్రంలో పీహెచ్డీ పొందగలిగారు. మరియు "ప్రాచీన భారతీయ వాణిజ్యం" అనే అంశంపై తన సిద్ధాంతాన్ని రాశారు. ఆర్థిక మరియు సామాజిక అసమానతలను సృష్టించే పెట్టుబడిదారీ వ్యవస్థను రద్దు చేయాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బలంగా వాదించాడు. 1923 వ సంవత్సరంలో లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ నుండి ఆయన డీఎస్సీ డిగ్రీ ద్వారా ఆర్థిక శాస్త్రం పై ఆయన అభిప్రాయాలు ప్రభావితమయ్యాయి. ఆ కాలంలో అత్యంత క్లిష్టమైన సమస్య "ఆర్థిక సమస్య" ఆయన రూపాయి విలువ తగ్గింపుపై ఆయన థీసిస్ దృష్టి సారించింది. ఫైనాన్స్ కమిషన్ నివేదికను ఐదు సంవత్సరాల వ్యవధిలో సమర్పించాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కూడా అభిప్రాయపడ్డాడు. భారత రిజర్వ్ బ్యాంక్ స్థాపనలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు గణనీయమైన పాత్ర పోషించారు. భారతదేశంలో రిజర్వ్ బ్యాంకు స్థాపనకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు స్వయంగా బ్లూ ప్రింట్ ను రూపొందించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆయన సహకారాన్ని గుర్తించి మరియు దాని స్థాపనకు యొక్క 81 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అంటే 2016 వ సంవత్సరంలో కేంద్ర బ్యాంకు ఆయన పేరు మీద నాణేలను విడుదల చేసింది. ప్రస్తుతము రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పడి నేటికీ 90 సంవత్సరాలు పూర్తి చేసుకున్నది. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పెద్ద పరిశ్రమల స్థాపనకు మద్దతు ఇస్తూనే వ్యవసాయం సమాజానికి వెన్న ముక్క అని ఆయన గుర్తించారు. దేశంలో భవిష్యత్తులో పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని పెరుగుతున్న జనాభాకు వ్యవసాయము ఆహారాన్ని అందిస్తుంది. కాబట్టి పరిశ్రమలు ముడి పదార్థాల కోసం వ్యవసాయంపై ఆధారపడతాయి. అందుకు వ్యవసాయాన్ని విస్మరించకూడదని ఆయన ఆ రోజుల్లోనే నొక్కి చెప్పడం జరిగింది. అంతేకాకుండా ఆధునిక భారతదేశనికి పునాది వ్యవసాయంపైనే పడుతుందని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విశ్వసించారు వ్యవసాయ రంగ పునర్వ్యవస్థీకరణ మరియు వ్యవసాయ భూమి జాతీయాకరణ కోసం విప్లవాత్మక చర్యల కోసం ఆయన వాదించారు. ఈ విధానాలతో ఆనాటి నాయకులకు వణుకు పుట్టింది భయపడ్డారు అందుకే వ్యవసాయ భూములన్నీ పారిశ్రామికరణ పేరుతో పెట్టుబడిదారుల చేతుల్లోకి భూస్వాముల చేతుల్లోకి వెళ్లిపోయాయి. అదేవిధంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రైవేట్ పరిశ్రమకు డిమాండ్ లేకుండా అత్యున్నత ఉత్పాదకతను సాధించే విధంగా మరియు సంపద యొక్క సమాన పంపిణీని అందించే విధంగా రాష్ట్రము ప్రజల ఆర్థిక జీవితాన్ని ప్లాన్ చేయాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆనాడే సిఫారసు చేశారు. పేదరికం, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, వెనుకబాటుతనం, అసమానతలు, మరియు విదేశీ కరెన్సీ కి సంబంధించి భారత రూపాయి విలువ తగ్గడం వంటి సమస్యలు దేశాన్ని పీడిస్తున్న సమస్యలకు సాధ్యమైన పరిష్కారాలను అందించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పరిశోధన నేటికీ అన్ని రంగాలలో సంబంధితంగా ఉంది. వ్యవసాయము మరియు పరిశ్రమ రంగాలలో ప్రణాళిక బద్ధమైన పద్ధతిలో రాష్ట్ర యాజమాన్యాన్ని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రతిపాదించారు. వ్యవసాయం మరియు పరిశ్రమలకు అవసరమైన మూలధనాన్ని అందించే బాధ్యతలు రాష్ట్రానికి ఉంటుందని చెప్పారు. వ్యవసాయంలో సమిష్టి వ్యవసాయం మరియు పారిశ్రామిక రంగంలో రాష్ట్ర సోషలిజాన్ని కూడా ఆయన సిఫారసు చేశారు. భారతదేశంలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక నిర్వహణలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చట్టంలోని సెక్షన్ 20 ప్రకారం కేంద్ర ప్రభుత్వ ప్రజా రుణ నిర్వహణతో పాటు, మార్పిడి, చెల్లింపులు మరియు ఇతర బ్యాంకింగ్ కార్యకలాపాలతో సహా కేంద్ర ప్రభుత్వం రసీదులు మరియు చెల్లింపులను నిర్వహించడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకి అధికారం ఇచ్చినది. అదేవిధంగా అదనంగా చట్టంలోని సెక్షన్ 21 ప్రకారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భారత దేశంలో ప్రభుత్వ వ్యాపారాన్ని నిర్వహించడానికి అనుమతిస్తుంది ఇంకో వైపు ఆర్బిఐ చట్టంలోని 21 ఏ, రాష్ట్ర ప్రభుత్వాలతో లావాదేవీలు జరపడానికి ఆర్బిఐ కి అధికారం ఇస్తుంది సిక్కిం రాష్ట్రం మినహా భారతదేశంలోని ప్రతి రాష్ట్రంలో ఆర్బిఐ ఒప్పందాలు కుదుర్చుకుంటుంది నాగపూర్ లోని ఆర్బిఐ యొక్క సెంట్రల్ అకౌంట్స్ విభాగం కేంద్రము మరియు రాష్ట్ర ప్రభుత్వాల ప్రాథమిక ఖాతాలను నిర్వహించడం జరుగుతుంది. ఆదాయ సేకరణ మరియు చెల్లింపుల నిర్వహణ కోసం ఆర్బిఐ బాగా పనిచేసే వ్యవస్థలను కలిగి ఉంది మరియు ప్రభుత్వ లావాదేవీలు ఆర్బిఐ యొక్క పబ్లిక్ అకౌంట్స్ డిపార్ట్మెంట్ మరియు ఆర్బిఐ చట్టంలోని సెక్షన్ 45 ప్రకారం దానికింద నియమింపబడిన ఏజెన్సీ బ్యాంకులను బ్రాంచ్ నెట్వర్కుల ద్వారా జరుగుతూ ఉంటాయి ప్రస్తుతము అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులు మరియు మూడు ప్రైవేటు రంగ బ్యాంకులు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, హెచ్డిఎఫ్సి బ్యాంక్ లిమిటెడ్, మరియు యాక్సిస్ బ్యాంకు లిమిటెడ్ భారతీయ రిజర్వ్ బ్యాంకు యొక్క ఏజెంట్లుగా పని చేస్తూ ఉంటాయి. అందువలన దేశంలోని ప్రతి పౌరుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ యొక్క కృషి ఆయన యొక్క పాత్ర రిజర్వ్ బ్యాంక్ ఏర్పడడానికి చేసిన కృషిని బాధ్యతగా పౌరులు తెలుసుకొని ఆయన ఆలోచన విధాన్ని కొనసాగిస్తారని కోరుకుందాం.



-డాక్టర్ జి బాలస్వామి
న్యాయవాది మరియు ఫ్రీలాన్స్ జర్నలిస్టు.
-పూలే అంబేద్కర్ జ్ఞాన కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులు.

# ఘనంగా సోమిశెట్టి జన్మదిన వేడుకలు.

**-హాజరైన టిడిపి అధ్యక్షులు పి. తిక్కారెడ్డి మంత్రి టి.జి. భరత్.**











ఆంధ్ర ప్రగతి కర్నూలు ఏప్రిల్ 01:
కర్నూలు తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పాలకుర్తి తిక్కా రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయం, కర్నూలు నందు ఘనంగా నిర్వహించడం జరిగింది.
కార్యక్రమానికి రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి టి.జి.భరత్ ముఖ్య అతిధిగా హాజరు కావడమైనది. ఈ సంధర్భంగా సోమిశెట్టి వెంకటేశ్వర్లు కేక్ ను కట్ చేసి కార్యక్రమానికి విచ్చేసిన వారికి అందజేయడమైనది.
కార్యక్రమానికి తెలుగుదేశంపార్టీ నాయకులు శ్రీయుతులు నాగరాజు యాదవ్, నంద్యాల నాగేంద్ర, ధరూర్ జేంస్ అబ్బాస్, స్వామి రెడ్డి పరమేష్, సోమిశెట్టి నవీన్, సత్రం రామక్రిష్ణుడు, పి.హనుమంతరావు చౌదరి, పేరపోగు రాజు, నంది మధు, మహేష్ గౌడ్, బొగ్గుల బజారన్న, మల్లెల పుల్లా రెడ్డి, బేతం క్రిష్ణుడు, పుల్లయ్య, అఖిల్, ఉమర్ బాష, ప్రవీన్, ప్రకాష్, లక్ష్మి దేవి మొదలగు వారితో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.





# రక్త ప్రసరణ వ్యవస్థ ను కనుగొన్న శాస్త్రవేత్త విలియం హార్వే సేవలు చిరస్మరణీయం.

**-సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి.**



**ఆంధ్ర ప్రగతిడోన్ ఏప్రిల్ 01:** ఏప్రిల్ 01 న రక్త ప్రసరణ వ్యవస్థ ను కనుగొన్న శాస్త్రవేత్త విలియం హార్వే జయంతి సందర్భంగాడోన్ పట్టణం లో సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో ఏప్రిల్ 01 న రక్త ప్రసరణ వ్యవస్థను కనుగోన్న శాస్త్రవేత్త విలియం హార్వే జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించి వారిని స్మరించుకున్నారు.
ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూలిమన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.విలియం హార్వే ఏప్రిల్ 1-1578 జన్మించారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన వైద్యశాస్త్రవేత్త. గుండె పనిచేసే తీరును, శరీరంలో రక్తప్రసరణ జరిగే పద్ధతిని వివరించి నేటి వైద్యులకు మార్గదర్శకుడయ్యాడు.ఈనాడు హృదయం గురించి అందరికీ తెలుసు. రక్త ప్రసరణ వ్యవస్థ మొత్తం ఎలా నడుస్తుందోచెప్పగలుగుతున్నారు. అదే 16 వ శతాబ్దం నాడయితే మనిషి గుండెకు సంబంధించిన పూర్తి వివరాలను మిగతా జంతువుల గుండెలతో పోల్చి చూసి శాస్త్ర బద్ధంగా అందజేసిన ఘనత విలియం హార్వేకు దక్కుతుంది. హార్వే 1657 సంవత్సరం జూన్ 3 న మరణించాడు. ఈయన ప్రయోగాల ద్వారా రాబట్టిన ఫలితాలే ఈ వేళ కూడా రోగ నిర్ణయం చేయటానికి ఉపయోగపడుతున్నాయి. సమాజానికి సేవలు అందించిన మహనీయులను అనుక్షణం స్మరించుకోవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



## ఈ ఆర్థిక సంవత్సరం ఉపాధి హామీ పథకం కింద

# కేటాయించిన లక్ష్యాలను సాధించండి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఏప్రిల్ 01:**
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో చేపట్టే పనులపై ఇప్పటినుండే ప్రత్యేక దృష్టి సారించి కేటాయించిన లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఎంపీడీఓ, ఏపీడి లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఉపాధి హామీ పనుల లక్ష్య ప్రగతి సాధనపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం ఉపాధి హామీ కింద పశువులకు నీటి తొట్ల నిర్మాణం, సేద్యపు నీటి కుంటలు, పంట కాలువలను పునరుద్ధరించడం, చెరువులు/కుంటలను సమగ్రంగా అభివృద్ధి పరచడం, ఉపాధి వేతనదారుని దినసరి వేతాన్ని పెంచడం తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి ఇప్పటి నుండే కేటాయించిన లక్ష్యాన్ని సాధించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపీడీఓ, ఏపీడీలను ఆదేశించారు. పశువుల మంద గుంపుగా ఉన్న, నీటి వసతి ఉన్న ప్రదేశాలలో పశువులకు నీటితొట్ల పనులను ప్రారంభించాలన్నారు. ఇందులో భాగంగానే నంద్యాల మండలం రాయమల్పాపురం గ్రామంలో జిల్లా ఇన్చార్జి అధికారి, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శిచే పశువుల నీటి తొట్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశామన్నారు. జిల్లాలో 537 పశువులకు నీటితొట్ల నిర్మాణ పనులను ఈనెల 10వ తేదీ లాగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.



అలాగే జిల్లాకు నిర్దేశించిన 2,500 సేద్యపు నీటి కుంటల నిర్మాణ లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు 20 శాతం ఉపాధి కూలీలు సేద్యపు నీటి కుంటల పనులకు హాజరయ్యేటట్లు చూడాలన్నారు. ఇన్ లెట్, అవుట్ లెట్, సిల్ట్ ట్రాప్ పనులను త్వరితగతిన పూర్తి చేయించాలన్నారు. అవుట్ లెట్ పనులకు మెటీరియల్ నిమిత్తం లేకుండా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. 9,560 కిలోమీటర్ల మేర పంట కాలువల పునరుద్ధరణ పనులు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. పంట కాలువ, ఫీడర్, సప్లై ఛానల్ సంబంధించిన పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి వేతనదారులకు 300 రూపాయలు కూలీ గిట్టుబాటు అయ్యేలా పొడవు, వెడల్పు లోతుతో కొలతలు ఇచ్చి పనులు చేయించాలన్నారు. వర్షాకాలం వచ్చేలోపు పంట కాలువ పనులను పూర్తి చేయించాలన్నారు. జిల్లాలో 42 చెరువులు/కుంటలను సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు విస్తృత స్థాయిలో కూలీలకు పనులు కల్పించాలన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రకటించిన దినసరి వేతన రేటు 300 నుండి 307 రూపాయల వరకు దినసరి వేతనం పొందేందుకు ఖచ్చితమైన మార్కౌట్లు ఇచ్చి పనులు చేయించేందుకు మేట్లు శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి శుక్రవారం రోజుగార్ దివస్ సందర్భంగా కూలీలకు ఆయా పనులకు సంబంధించిన మార్కౌట్, దినసరి వేతనంపై ఖచ్చితమైన అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.
ఉపాధి హామీ పథకం కింద గత ఆర్థిక సంవత్సరంలో 75 లక్షల పది దినాలకు గాను 74.75 లక్షల పది దినాలు పూర్తి చేసి 99.67% సాధించారన్నారు. మిగిలిన లక్ష్యాన్ని సాధించడంలో ఆళ్లగడ్డ, బండి ఆత్మకూరు, కొత్తపల్లి మండలాల ఎంపీడీఓలు వెనుకబడి ఉన్నారని కలెక్టర్ తెలిపారు. 9850 కుటుంబాలు వందరోజుల పని దినాలను పూర్తి చేసుకున్నారన్నారు. వేతన దారునికి చెల్లించిన సరాసరి వేతనము 249.90 రూపాయలు చెల్లించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మంజూరైన 854 పశువుల షెడ్లకు కాను 586 షెడ్లను పూర్తి చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మిగిలిన 268 షెడ్లు వివిధ దశలలో ఉన్నాయన్నారు. మంజూరైన 1017 సీసీ రోడ్లకు గాను 951 సీసీ రోడ్డును పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు. 1399 ఫారం పాండ్ల నిర్మాణాలకు గాను 95 పూర్తి చేసి మిగిలిన 1304 ఫారం పాండ్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. మంజూరైన 10,268 కిలోమీటర్ల పంట కాలువల పునరుద్ధరణ పనులకు గాను 9415 కిలోమీటర్ల పూర్తి చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు మంజూరైన 2900లో ఎకరాల్లో పండ్ల తోటల అభివృద్ధికి గాను 2331 ఎకరాల్లో అభివృద్ధి చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు.

# పదవ తరగతి పరీక్షలు పూర్తయ్యాయి







**కర్నూలు ఆంధ్ర ప్రగతి , ఏప్రిల్ 01:**
:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నేటితో 10వ తరగతి పరీక్షలు పూర్తయ్యాయి. మార్చ్ 17వ తేదీన ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు 31వ తేదీ పూర్తి అవ్వాల్సి ఉండగా రంజాన్ పండుగ సందర్భంగా పదవ తరగతి చివరి పరీక్ష అయిన సోషల్ పరీక్షను ఇవాళ ఏప్రిల్ 1వ తేదీన నిర్వహించిది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ. ఉదయం 9:30 గంటలకు పరీక్ష ప్రారంభమవగా మధ్యాహ్నం 12:45 నిమిషాలకు పూర్తయింది. ఇందులో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో 10వ తరగతి పరీక్షలు పూర్తవడంతో పరీక్షలు రాసి బయటికి వచ్చిన విద్యార్థులు కేరింతలు కొడుతూ సంతోషంతో ఆత్మీయ వీడ్కోలు పలికారు. కాగా మార్చ్ 17వ తేదీన ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలకు సంబంధించి ఉమ్మడి కర్నూలు జిల్లాలో 66,317 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాసారు ఈ పరీక్షలకు సంబంధించి జిల్లాలో 130 పరీక్ష కేంద్రాలు ఏర్పాటుచేసి అందులో 60 సిట్టింగ్ స్క్వార్డ్ బృందాలు ఏర్పాటు చేసారు. ఎక్కడ ఎలాంటి అవంచానియా సంఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేసి పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి 10వ తరగతి పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించారు. కర్నూలు జిల్లాలో చివరి రోజు 10వ తరగతి సోషల్ పరీక్షకు 31,485 మంది రెగ్యులర్ విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 31,192 మంది విద్యార్థులు హయారయ్యారు మిగిలిన 293 మంది విద్యార్థులు చివరి రోజు పరీక్షకు గైరాహాజరయ్యారు. అదే విదంగా ఓపెన్ 10%ష్ట% పరీక్షలు రాయాల్సిన 935 మంది విద్యార్థులకు గాను 798 మంది విద్యార్థులు హాజరయ్యారు మిగిలిన 137 మంది విద్యార్థులు పరీక్షలు రాయలేదు. కర్నూలు జిల్లాలో ఇవాళ జరిగిన 10వ తరగతి చివరి పరీక్షకు హాజరైన విద్యార్థులు పరీక్షలు పూరతైన అనంతరం పరీక్షల కేంద్రాల నుంచి కేరింతలు కొడుతూ బయటికి వచ్చి పాఠశాల విద్యకు బాయ్ బాయ్ అంటూ ఆనందంతో స్నిహితులతో కలిసి గాలిలోకి పేపర్లు ఎగరేస్తూ స్నేహితులకు ఆనంద వీడ్కోలు తెలుపుకున్నారు....

# జిల్లా వృద్ధిరేటు 15 శాతం సాధించేలా ప్రణాళిక రూపొందించండి

### జిల్లా ఇంచార్జి అధికారి, రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి జె.నివాస్

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఏప్రిల్ 01:**
ఈ ఆర్థిక సంవత్సరం వాస్తవ జిడిపికి అదనంగా 15 శాతం వృద్ధి రేటు సాధించేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి...ఆమేరకు క్షేత్రస్థాయిలో అమలు చేయాలని జిల్లా ఇంచార్జి అధికారి, రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి జె.నివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాల స్థూల జాతీయోత్పత్తి 15% వృద్ధిరేటుపై జిల్లా కలెక్టర్ జి. రాజకుమారితో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమీక్షలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా స్పెషల్ ఆఫీసర్, రాష్ట్ర ఆర్థిక శాఖ కార్యదర్శి జె.నివాస్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం వాస్తవ జిడిపికి అదనంగా 15 శాతం వృద్ధి రేటు సాధించేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి...ఆమేరకు క్షేత్రస్థాయిలో అమలు చేయాలని జిల్లా స్పెషల్ అధికారి జె. నివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా అభివృద్ధికి 15 శాతం వృద్ధిరేటు లక్ష్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. గత సంవత్సరం జిల్లా గ్రాస్ డిస్ట్రిక్ట్ డొమెస్టిక్ ప్రొడక్ట్ గా 43,630 కోట్లగా ఉందని... ఈ ఏడాది వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలలో 15 శాతం వృద్ధిరేటు లక్ష్యంతో 50,726 కోట్లకు పైగా పెంచడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా వ్యవసాయరంగంతో పాటు అనుబంధ రంగాలైన ఉద్యాన, పాడి పరిశ్రమ, చేపల పెంపకం తదితర రంగాలలో విస్తృతంగా అభివృద్ధి చేయాలన్నారు. ముఖ్యంగా రైతులకు తక్కువ ఖర్చుతో అధిక లాభం వచ్చేలా దృష్టి పెట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలలో చాలా వరకు 60:40 నిష్పత్తిలో ఉంటాయని సంబంధిత అంశాల్లో రైతులకు అవగాహన కల్పించడంతో పాటు సాయిల్ హెల్త్ కార్డ్స్, డ్రిప్ ఇరిగేషన్ పై దృష్టి సారించాలన్నారు. రైతులు ఒకే పంటకు పరిమితం కాకుండా రెండు రకాల పంటలు వేసేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయాధికారులను సూచించారు. ముఖ్యంగా చిరుధాన్యాల పెంపకం పై కూడా రైతులను మోటివేట్ చేయాలన్నారు. రైతుల ఉపయోగం కోసం నిర్మించిన మల్టీ పర్పస్ ఫెసిలిటీ గోడౌన్ లు కూడా రైతులకు లీజు ఇచ్చేలా చర్యలు తీసుకోవడంతో పాటు వాటిని శీతల గోడౌన్ లుగా మార్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
మైక్రో ఇరిగేషన్ క్రింద ప్రతి రైతుకు డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు డ్రిప్ సౌకర్యం పెట్టుకోవడానికి 90 నుండి 100 శాతం సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. అందుకు ప్రతి రైతుకు



డ్రిప్ ఇరిగేషన్ ఉపయోగించేలా చూడాలన్నారు. అదే విధంగా వ్యవసాయ బోర్లు ఉన్న రైతులందరిన్నీ డ్రిప్ ఇరిగేషన్ వైపు మళ్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పశు సంవర్ధక శాఖకు సంబంధించి అనివార్య కారణాల వల్ల పశు సంపద మృత్యువాత పడితే రైతులు ఇబ్బంది పడకుండా సంబంధిత నష్టానికి భీమా సదుపాయంపై వారికి అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో పాడి పశువులు అన్నింటికి వాక్సినేషన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాడి పరిశ్రమను పెంచేలా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. మైనింగ్ కు సంబంధించి త్వరలో సిఎఫ్ఈ చార్జెస్ తగనున్న నేపథ్యంలో సదరు విషయం లీజుదారులకు తెలియజేయాలన్నారు. అదే విధంగా మైనింగ్ లోడ్ తరలిస్తున్న వాహనాలు తప్పనిసరిగా కెమెరాలో క్యాప్చర్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.
జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో అధిక శాతం ఉద్యాన పంటల విస్తరణతో పాటు సోయాబీన్, పండ్ల తోటల అభివృద్ధి చేస్తే వృద్ధి రేటు శాతం పెంచే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలోని నాలుగు మండలాలైన దొర్నిపాడు, ఉయ్యాలవాడ, కొలిమిగుండ్ల, కోవెలకుంట్ల మండలాల్లో ఒకే పంటకు పరిమితం కాకుండా ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయాధికారులను ఆదేశించారు. సాగునీటి కాలువల ద్వారా పారే నీటిని అవసరం లేకున్నా పంటలకు నీరు ఇవ్వడం వల్ల భూమిలో కార్బన్ పరిమాణం తగ్గి ఆల్కనిటీ శాతం పెరగడం వల్ల దిగుబడి తగ్గి రైతులు ఒకే రకం విత్తనం వేసిన పండిన పంటలో వ్యత్యాసం రావడం జరుగుతుందన్నారు. అందుకు భూ సాంద్రతను పెంచడానికి సాయిల్ రేక్లమేషన్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని ఇంచార్జి అధికారికి వివరించారు. అదే విధంగా జిల్లాలో



టమోటా ప్రాసెసింగ్ యూనిట్ కు స్థలం కేటాయించడం జరిగిందని కానీ నిర్మాణం మాత్రం జరగలేదని జిల్లా స్పెషల్ ఆఫీసర్ దృష్టికి తీసుకొని వచ్చారు. కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి గారు రైతులు పశుగ్రాస పెంపకంపై దృష్టి సారించాలని ఆదేశించడం జరిగిందన్నారు. జిల్లాలో వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పనులకు వచ్చే వేతనదారులతో అన్ని ఫార్మ్ పాండ్స్ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.
సమ్మర్ యాక్షన్ ప్లాన్ కు సంబంధించి జిల్లాలో ఉన్న 13 సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను పూర్తి స్థాయిలో నింపుకోవాలన్నారు. వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా ఇంచార్జి అధికారి ఆదేశించారు. నీరు కలుషితం కాకుండా ఎప్పటికపుడు క్లోరిన్ పరీక్షలు నిర్వహించి సంబధిత యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు. ప్రతి అర్బన్ ఏరియాలో హెచ్2ఎస్ కిట్ల ద్వారా తనిఖీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా పైప్ లైన్స్ చివర్లో ఎటువంటి లీకేజిలు, నీటి కాలుష్యం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

# లబ్ధిదారుల ఇంటివద్దనే పెన్షన్ పంపిణీ.

### -పరిశీలించిన జిల్లా ఇంచార్జి అధికారి, ఆర్థిక శాఖ సెక్రెటరీ జె.నివాస్.

### -పశువుల త్రాగునీటి తొట్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన జిల్లా ఇంచార్జి అధికారి, ఆర్థిక శాఖ సెక్రెటరీ.

### -గ్రామ సచివాలయ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా ఇంచార్జి అధికారి, ఆర్థిక శాఖ సెక్రెటరీ.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఏప్రిల్ 01:**
ఎన్టీఆర్ భరోసా పథకం కింద అర్హులైన లబ్ధిదారులందరికీ సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేయాలని జిల్లా ఇంచార్జి అధికారి, ఆర్థిక శాఖ సెక్రెటరీ జె. నివాస్ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం నంద్యాల మండలంలోని రాయమల్పాపురం గ్రామం ఎన్టీ కాలనీలో, నంద్యాల పట్టణం విసీ కాలనీలో సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ విధానాన్ని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి అధికారి, ఆర్థిక శాఖ సెక్రెటరీ జె. నివాస్ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పథకం కింద ప్రతి నెల ఒకటవ తేదీ ఉదయం 7 గంటలకు సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేయాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. రాయమల్పాపురం గ్రామం బీసీ కాలనీలో వృద్ధ మహిళతో స్పెషల్ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం నుండి ఏ ఏ పథకాలు వస్తున్నాయని... ప్రతినెలా పెన్షన్ తీసుకుంటున్నారా లేదా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి నెల ఒకటో తేదీన వృద్ధులు, వితంతువులకు నెలకు నాలుగు వేల రూపాయలు, దివ్యాంగులకు ఆరు వేల రూపాయల చొప్పున



ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. అనంతరం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పశువుల త్రాగునీటి తొట్ల నిర్మాణ పనులకు జిల్లా ఇంచార్జి అధికారి, ఆర్థిక శాఖ సెక్రెటరీ భూమి పూజ చేశారు. అదే గ్రామంలో ఉన్న గ్రామ సచివాలయాన్ని సందర్శించి ప్రజలకు ఏ ఏ సర్వీస్ లు అందిస్తున్నారని డిజిటల్ అసిస్టెంట్ ని అడిగి తెలుసుకున్నారు. స్వీకరించిన దరఖాస్తులను ఎన్ని రోజుల లోపల పరిష్కార మార్గాలు చూపిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో వాట్సాప్ ద్వారా ఎలాంటి సేవలు ప్రజలకు అందిస్తున్నారని స్పెషల్ అధికారి అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, డ్వామా పిడి వెంకటసుబ్బయ్య సచివాలయ సిబ్బంది తదితరులు వారి వెంట ఉన్నారు.

# కృష్ణానది మత్స్య సంపద స్థానికులదే.

### -కృష్ణానదిలో నిషేదిత అలివి వలలు వేసేవారిపై చర్యలు.

### -నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఏప్రిల్ 01:**
కృష్ణానదిలో మత్స్య సంపదపై స్థానిక మత్స్య కారులకే పూర్తి హక్కు ఉందని, నిషేదిత అలివి వలలతో కృష్ణా నదిలో స్థానికేతరులు గాలం వేయడం నేరమని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.
మంగళవారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఓ ప్రకటన విడుదల చేశారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ
కృష్ణానది ఒడ్డున దళారులు తిష్ఠవేయడాన్ని , మత్స్య సంపదను కొల్లగొట్టడాన్ని తాము అంగీకరించేది లేదన్నారు. నందికొట్కూరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతుందని, ఈ ఏడాది కృష్ణానదిలో స్థానిక మత్స్యకారుల సంఘాలతో, జిల్లా మత్స్య శాఖ అధికారులతో కలిసి 2 లక్షల చేప పిల్లలను తన చేతులమీదుగా నదిలో వదిలామని, ఆ చేప పిల్లలు పెద్ద సైజ్ గా తయారు అయ్యి, వాటిని పట్టుకొని స్థానిక మత్స్యకారులకు ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశ్యంతో నదిలో రెండు లక్షలు చేపపిల్లలు ఇటీవలే వదిలాం అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. నదిలో అవి పెరిగిన తర్వాత స్థానిక మత్స్యకారులు పట్టు కోవడానికి అనుమతి ఉందని, ఇందుకు కృష్ణానది పరివాహక ప్రాంతంలో 1,200 మంది స్థానిక జాలర్లకు మత్స్య పరిశ్రమ శాఖ ద్వారా లైసెన్సులు కూడా ఇవ్వడం జరిగిందని ఎంపీ



బైరెడ్డి శబరి వివరించారు.
నందికొట్కూరు మండలం జంగంపాడు, బిజి నవేముల, పగిడ్యాల మండలంలోని నెహ్రూనగర్, ముచ్చుమర్రి, కొత్తపల్లి మండలంలో జానాల గూడెం, బలపాలతిప్ప, సంగమేశ్వరం ప్రాంతాల్లో విశాఖ జాలర్లు గుడారాలు వేసుకున్నారన్న సమాచారం ఉందని, వారు అలివి వలలతో నదిలో చేపలు వేటాడుతున్నట్లు స్థానికులు చెబుతున్నారని, వెంటనే నంద్యాల జిల్లా మత్స్య శాఖ, పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయం దాడులు చేసి నదిలో అలివి వలలు వేసే స్థానికేతరులపై చర్యలు తీసుకోవాలని, స్థానిక మత్స్యకారులకు ప్రభుత్వం భరోసా కల్పించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.

# గ్రామ/వార్డు సచివాలయ సర్వేలను త్వరితగతిన పూర్తి చేయండి.

**-ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా చేపట్టండి. -వాట్సాప్ ద్వారా పౌర సేవలు విస్తృతం చేయండి. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఏప్రిల్, 01:-
గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా చేపట్టిన సర్వేలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఎంపిడిఓ, మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి సచివాలయ సర్వీసులు, ఉపాధి హామీ, హౌసింగ్ అంశాలపై జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా చేపట్టిన సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వర్క్ ఫ్రమ్ హెూమ్, మిస్సింగ్ ఎంప్లాయ్ సిటిజన్స్, ఇమేజ్ క్యాప్చరింగ్, జియో కోఆర్డినేట్స్ లో తక్కువ శాతం పెండింగ్ లో పెండింగ్ లో ఉందని వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. వర్క్ ఫ్రం హెూమ్ కు సంబంధించి ఇంకా 2,61,835 మంది పెండింగ్ ఉన్నారని అందులో నంద్యాల (అర్బన్), పాములపాడు, ఆత్మకూరు, ఆళ్లగడ్డ (అర్బన్), గోస్పాడు, సిరివెళ్ల, డోన్ (అర్బన్), నంద్యాల (అర్బన్), బేతంచెర్ల (రూరల్), బనగానపల్లె (రూరల్) పెండింగ్ లో ఉన్నాయని వెంటనే పూర్తి చేసేందుకు ఎంపిడిఓలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. మిస్సింగ్ ఎంప్లాయ్ సిటిజన్స్ కు సంబంధించి ఆత్మకూరు (రూరల్), కొలిమిగుండ్ల, రుద్రవరం, బనగానపల్లె, సిరివెళ్ల, నందికొట్కూరు, ఆళ్లగడ్డ (అర్బన్), జూపాడు బంగ్లా మండలాల్లో 3636 మంది ఎంప్లాయిస్ డేటా పెండింగ్ లో ఉందని డిఎల్డిఓలు సచివాలయ సిబ్బందిచే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇమేజ్ క్యాప్చరింగ్, జియో కోఆర్డినేట్స్ కు సంబంధించి ఇంకా 12వేలు పెండింగ్ లో ఉన్నాయని అందులో ఆత్మకూరు (రూరల్), పాములపాడు, కొలిమిగుండ్ల, బనగానపల్లె, బేతంచెర్ల (రూరల్), ఆళ్లగడ్డ (అర్బన్), డోన్, నందికొట్కూరు మండలాలలో పెండింగ్ ఉన్నాయని, ఈ కేవైసీ కి సంబంధించి ఇంకా 2,68,182 పెండింగ్ ఉన్నాయని వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అదే విధంగా ఎన్పిసిఐ, నాన్ రెసిడెంట్, చిల్డ్రన్ వితౌట్ ఆధార్ తదితర సర్వేలను పూర్తి చేయించాలన్నారు. సచివాలయ సిబ్బంది ఇన్ అండ్ ఔట్ హాజరు శాతాన్ని కచ్చితంగా పాటించాలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు కూడా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. హౌసింగ్ కు సంబంధించి అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయడానికి గాను రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ఆర్థిక సహాయాన్ని అర్హులైన లబ్ధిదారులకు తెలియజేసి గృహాలు నిర్మించుకునేలా మోటివేట్ చేయాలన్నారు. ఆత్మకూరు, ఆళ్లగడ్డ, పగిడ్యాల, ఆత్మకూరు (అర్బన్), డోన్, జూపాడుబంగ్లాలోని లబ్ధిదారులందరికీ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందన్న అదనపు ఆర్థిక సహాయం గురించి తెలియజేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన 7 వేల ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక సరిగా తీసుకోవాలన్నారు. శ్రీశైలం, మహానంది, జూపాడుబంగ్లా మండలాల్లో ఒక్క ఇల్లు కూడా స్టేజ్ కన్వర్షన్ కు రాలేదని నిర్మాణ పనులు వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని హౌసింగ్ ఏఈలను కలెక్టర్ ఆదేశించారు. రూఫ్ లెవెల్, రూఫ్ కాంక్రీట్ స్థాయిలో ఉన్న ఇళ్ల నిర్మాణాలపై దృష్టి పెడితే పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యే అవకాశం



ఉందన్నారు. వేసవి తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో జిల్లా, మండలాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద చలువ పందిళ్లు, త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల వద్ద కూడా ఎండ తీవ్రతకు తీసుకోవలసిన జాగ్రత్తలపై హెూర్డింగ్స్ ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా ఉపాధి హామీ పనులకు వచ్చే వేతనదారులకు కూడా గ్రీన్ షేడ్స్, సరిపడ త్రాగునీరు తెచ్చుకునేలా అవగాహన కల్పించడంతోపాటు ఫస్ట్ ఎయిడ్ కిడ్స్ అందుబాటులో ఉంచుకోవాలని ఎంపిడిఓలను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా గ్రామాల్లోని త్రాగునీటి ట్యాంకులను ప్రతి 15 రోజులకు ఒకసారి శుభ్రం చేస్తూ, ప్రతి రెండు రోజులకు ఒకసారి %ఎ%2ఎస్ కిట్ల ద్వారా నీటి నమూనాలను సేకరించి వాటిని పరీక్ష చేస్తూ ఉండాలన్నారు. ప్రతి మండలంలోనూ త్రాగునీటి సమస్యను నివారించడానికి గాను కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లో పాడి పశువులకు ఇబ్బంది లేకుండా పశుగ్రాసాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు.

పి4 సర్వేకు సంబంధించి పేదరిక నిర్మూలన కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి ఉగాది రోజున ప్రారంభించడం జరిగిందని, అందులో జిల్లాలో ఉన్న సంపన్న కుటుంబాలను మార్గదర్శులుగా, దిగువ స్థాయిలో ఉన్న కుటుంబాన్ని బంగారు కుటుంబంగా అభివర్ణించడం జరిగిందన్నారు. మార్గదర్శి కోవకు చెందినవారు బంగారు కుటుంబం వారిని దత్తత తీసుకుని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వాట్సాప్ (9552300009) ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సేవలను ఇంటి వద్దనే ఉండి ఫోన్ ద్వారా సర్వీసులను పొందే అవకాశం ఉంటుందన్నారు. అందులో విద్యుత్ బిల్లు, విద్యార్థుల హాల్ టికెట్స్ డౌన్లోడ్, పౌరులు సేవలను పొందే అవకాశం ఉంటుందన్నారు. ఈ సేవల ద్వారా ప్రజలు ఇంటి వద్ద నుండి ప్రభుత్వం అందిస్తున్న సర్వీసులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు.
పిఎం సూర్య ఘర్ కు సంబంధించి ప్రతి నియోజకవర్గంలో పదివేల ఇళ్లపై సోలార్ ఫలకలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకు గాను బ్యాంకుల నుండి రుణం కూడా ఇవ్వడం జరుగుతుందని, అదేవిధంగా రెండు కిలోవాట్ల యూనిట్ ను ఏర్పాటు చేసుకుంటే 60 వేలు సబ్సిడీ, మూడు కిలోవాట్లు యూనిట్ కు 78 వేల వరకు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డ్వామా పిడి వెంకటసుబ్బయ్య, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ సుబ్బారెడ్డి, హౌసింగ్ ఈఈ శ్రీహరి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఈద్ నిర్వహణ ఏర్పాట్లలో కొట్టొచ్చినట్లు కనిపించిన అధికారుల నిర్లక్ష్యం.

**-నంద్యాల ముస్లిం జేఏసి అసంతృప్తి.**

**ఉగాది, రమజాన్ పండుగలు ఘనంగా నిర్వహించిన హిందూ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 01:**
రమజాన్ మాసం అంతా ఉపవాసం ఉండి ఈదుల్ ఫిత్ర్ నమాజు కు ఈద్గాలకు వచ్చే ముస్లిం సోదరులు ఈద్గా రహదారులు మరీ ముఖ్యంగా భీమవరం రోడ్డులోని అల్ పురా?న్, ఎస్ఆర్ బిసి రోడ్డులోని కొత్త ఈద్గాకు వెళ్ళటానికి చాలా అగచాట్లు పడ్డారని, నంద్యాల ముస్లిం జేఏసి మీడియా సమావేశంలో తన నిరసన తెలిపింది. ఉగాది, రమజాన్ పండుగలు ఘనంగా, ప్రశాంతంగా నిర్వహించుకున్న హిందూ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన ముస్లిం జేఏసి నాయకులు, ఈద్గా కమిటిలకు అభినందించారు. అయితె రంజాన్ నెలలో వివిధ శాఖల మధ్య సమన్వయ లోపం వల్ల , నిర్లక్ష్యం వల్ల ప్రజలు ఇబ్బందులు పడవలసి వచ్చిందని తెలిపారు. భవిష్యత్తులో బక్రీద్ పండగకు ఈ లోపాలు జరగకుండా సరిదిద్దుకుంటారనే సదుద్దేశంతో, ఈ ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగిందన్నారు. ఎస్సార్బిసి దారిలో ఉన్న కొత్త ఈద్గాకు వెళ్లే దారి మెడికేర్ హాస్పిటల్ దగ్గర ఒక కల్వర్టు కొన్ని నెలలుగా నిర్మాణంలో ఉండి ప్రత్యన్మయ దారి లేక వెహికీల్స్ వెళ్ళలేక చాలా ఇబ్బంది పడ్డారు. రంజాన్ నెల మొదలైనప్పటినుంచే రంజాన్ ఏ రోజు ఉంటుందో అందరికీ తెలిసిన విషయమే, అయినా ఈ కల్వర్టు కట్టేవారు అధికారులు సమన్వయంతో ఈ కల్వర్టును రంజాన్ తర్వాత కట్టాల్సింది లేదా రంజాన్ పండుగకు ముందే కల్వర్టు నిర్మాణం పూర్తి చేయాల్సింది. కానీ ఇవి రెండూ చేయకుండా ఆ దారిన పోకుండా ఈరోజు అక్కడ పెద్ద పెద్ద గుంతలు తవ్వేసి బ్లాక్ చేసి ఉన్నారు అందువల్ల ఆ ఈద్గా కు వెళ్లే జనం అల్ పూరా?న్ ఈద్గాకు రావడం వల్ల ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర నుండి ఈద్గా వరకు రోడ్ బ్లాక్ అయిపోయి ప్రజలు చాలామంది ఈద్గా నమాజ్ మిస్ అయ్యారు. ఇక ట్రాఫిక్ పోలీసు వారు విక్టోరియా రీడింగ్ రూమ్ దగ్గర ఉండే ఆ దారిని తమ స్వాధీనంలో తెచ్చుకొని హెవీ వెహికల్స్ ను అటువైపు రాకుండా చూడాల్సింది కానీ అలా జరగలేదు వారు కేవలం కబేలా దగ్గర ఉండిపోవడం వల్ల ఆంజనేయస్వామి గుడి దగ్గర పెద్ద లారీ, ఇతర వాహనాలు అడ్డంగా వచ్చేసి మొత్తం రోడ్ బ్లాక్ అయిపోయింది.
కబేళా ప్రాంతంలో రెండు వైపులా ఆ ప్రాంతంలో ఉండే కాంట్రాక్టర్లు వారి కాంక్రీట్ మిల్లర్లు, ఎసర్ వాహనాలు ట్రాక్టర్ల ను అక్కడి నుండి తీసివేయకుండా అలాగే ఉంచడం వల్ల ట్రాఫిక్కు చాలా ఇబ్బంది. ట్రాఫిక్ పోలీసు వారు ఈ ప్రాంతంలో ఈ వాహనాలన్నింటిని ముందే ఖాళీ చేయించవలసి ఉండింది, కానీ అలా జరగలేదు. మున్సిపల్ పారిశుద్ధ్య ట్రాక్టర్లు అదే సమయం లో రోడ్డుకు అడ్డంగా ఉంచటం వాటిని నియంత్రించే, దిశా నిర్దేశం చేసె అధికారులు బాధ్యతగా వ్యవహరించ లేక పోవటం విచారకరం. ఇక రంజాన్ నెల ప్రారంభం కాకముందే ఆంధ్రప్రదేశ్ మైనారిటీ వెల్ఫేర్ శాఖ అన్ని శాఖల అధికారులకు వారు సమన్వయంతో ప్రజలు పండగ ఒక మంచి వాతావరణం లో చేసుకోవాలని ఉద్దేశంతో ఫ్రూట్ స్టాల్స్, టీ స్టాల్, హెూటల్లు రాత్రి 11:30 గంటల వరకు తెరిచి ఉంచవచ్చని ఆదేశాలు జారీ చేసినా, అధికారుల సమన్వయ లోపంతో రంజాన్ నెల ప్రారంభంలో గాంధీచౌక్ ప్రాంతంలో రాత్రి వేళల్లో స్టాల్స్ త్వరగా మూయాలి అన్న పోలీసులకు ప్రజలకు మధ్య కొంత సమస్య అయింది. కాబట్టి భవిష్యత్తులో బక్రీద్ పండుగకు ఇటువంటి లోపాలు లేకుండా అధికారులు డిపార్ట్మెంట్స్ చూసుకోవాలని నంద్యాల ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ కోరుకున్నది.
ఈ కార్యక్రమంలో నంద్యాల ముస్లిం జేఏసీ గౌరవ అధ్యక్షులు ఎస్ అబ్దుల్ సమద్, ఎస్ఎండి అబులైస్,కో కన్వీనర్ సద్దాం,మస్తాన్ ఖాన్, ఏజాజ్ హుస్సేన్ ఎస్ డి పి ఐ, ఇన్సాఫ్ సద్దాం హుస్సేన్, ట్రెజరర్ ఎస్పీ బాషా , మౌలానా సలాం తదితరులు పాల్గొన్నారు.

# దాతల సాకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు.

**ఆంధ్ర ప్రగతి ఏప్రిల్ 01:**స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో సంస్థ సభ్యులు చేస్తున్న పలు రకాల సామాజిక సేవా కార్యక్రమాలకు దాతలు అందిస్తున్న సాకారం మరువలేనిదని, సాయం అందించి దాతృత్వాన్ని చాటుకుంటున్న స్ఫూర్తి దాతలకు స్ఫూర్తి సభ్యులు కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. పట్టణానికి చెందిన టైర్ల వ్యాపారి ఉప్పరి లక్ష్మీనారాయణ తన తల్లి రత్నమ్మ జ్ఞాపకార్థం స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో డోన్ ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం ఏర్పాటు చేయించి వందలాది మంది ఆసుపత్రి ప్రజల ఆకలి తీర్చారు. అదేవిధంగా అనంతపురం జిల్లా, గుత్తి మండలం మర్నేపల్లి గ్రామానికి చెందిన రిషి గోవనం వ్యవస్థాపకులు ఎన్నారై దంపతులు డాక్టర్ మాధవి, వంశీ కుమార్ ల కుమారుడు జర్మనీ ఆర్మీ మెడికల్ ఆఫీషర్ రిషి కుమార్ పుట్టినరోజుని పురస్కరించుకొని స్ఫూర్తి సభ్యులు పట్టణంలోని పద్మావతి వృద్ధాశ్రమానికి, ఓబుళాపురం వద్ద గల శ్రీ కాశీనాయన సేవాశ్రమానికి బియ్యం పాకెట్లు, నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందించారు. ఈ సందర్బంగా అన్నదానం చేయించిన టైర్ల వ్యాపారి లక్ష్మి నారాయణకు, ఆశ్రమాలకు సాకారం అందించిన డాక్టర్ మాధవి, వంశీ కుమార్ లకు స్ఫూర్తి సభ్యులు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో లక్ష్మి నారాయణ, ఆయన కుటుంబ సభ్యులు, స్ఫూర్తి సభ్యులు స్ఫూర్తి మధు, భాస్కర్, నారాయణ స్వామి, బలిజ శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.




**ఆంధ్ర ప్రగతి బనగానపల్లి ఏప్రిల్ 01:**
రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఉద్యోగ ఉపాధ్యాయుల ఆర్థికపరమైన డిమాండ్ల సాధనకై తలపెట్టిన నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఫ్యాప్టో నాయకులు ఎం మధుసూదన్ రావు, బి మాధవ స్వామి, కే సత్య ప్రకాష్, శ్రీనివాస రెడ్డి లు కోరారు. బనగానపల్లి డివిజన్లోని ఏపీటీఎఫ్ కార్యాలయంలోని సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ఫ్యాప్టో పిలుపుమేరకు ఏప్రిల్ రెండవ తేదీన నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయము నందు క్రింది సమస్యలపై నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది. కావున నంద్యాల జిల్లాలోని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, వివిధ సంఘాల బాధ్యులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాము.
1 సిపిఎస్, జిపిఎస్ లను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి.
2.ప్రభుత్వము బకాయిపడ్డ మూడు డీఏలను వెంటనే మంజూరు చేయాలి.
3.ప్రభుత్వము వెంటనే స్పందించి పిఆర్సీ కమిషన్ నియమించాలని పిఆర్సీ కమిషన్ నియమిచ్చుట ఆలస్యమైనట్లయితే వెంటనే 30% మధ్యంతర భృతిని ప్రకటించాలి.
4.2004వ సంవత్సరం కంటే ముందు ఉపాధ్యాయ వృత్తిలో చేరిన 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు కేంద్రం అమలుపరిచిన జీవో నెంబర్ 57 ను అమలు చేసి వారికి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి. 5.ఇంగ్లీష్ మాధ్యమంతో పాటు సమాంతరంగా తెలుగు మరియు ఉర్దూ మాధ్యమాలను కొనసాగించాలి6.పంచాయతీ రాజ్ యాజమాన్యంలోపెండింగ్ లో ఉన్న కారుణ్య నియమాంకాలను వెంటనే చేపట్టాలి.7.11వ పిఆర్సీలను బకాయిలను, డిఏబాకాయాలను తక్షణమే చెల్లించాలి. 8.ప్రభుత్వము, పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు ఉమ్మడి సర్వీసు రూల్స్ కు సంబంధించిన 72 ,73, 74 జీ ఓ లను అమలు చేయాలి.ఈ సమావేశంలో వెంకట కృష్ణుడు, ప్రతాప్,పోలియ నాయక్ ,మల్లికార్జున ,శేఖర్, రామస్వామి. రామకృష్ణ, గోవింద నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆప్కాస్ రద్దు ప్రతిపాదన ఉపసంహరించాలి..

**మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి.**

**ఆంధ్ర ప్రగతి డోన్ ఏప్రిల్ 01:**
ఆప్కాస్ రద్దు ప్రతిపాదన ఉపసంహరించాలని, మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని సిఐటియు పట్టణ కార్యదర్శి టి.శివరాం,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష,కార్యదర్శులు పెద్ద ఎల్లయ్య,కుల్లాయప్ప ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆప్కాస్ రద్దు ప్రతిపాదనను నిరసిస్తూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం మస్టర్ పాయింట్ దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ సునీల్ కి వినతి పత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి వర్గం ది.6.2.2025 వ తేదీన జరిగిన సమావేశంలో ఆప్కాస్ రద్దు చేసి ప్రైవేటు ఏజెన్సీలకు పొరుగు సేవల కార్మికుల నియామకాలను వివిధ ప్రభుత్వ శాఖలకు అధికారం ఇవ్వాలని తీర్మానించినట్లు వచ్చిన పిడుగులాంటి వార్త ఆప్కాస్ ఉద్యోగులలో మరియు ప్రజారోగ్యం,పర్యావరణ పరిరక్షణకు తమ ప్రాణాలొడ్డి పనిచేస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య ఇంజనీరింగ్ కార్మికులలో భయాందోళనలను రేకెత్తించిందని ఆప్కాస్‌లో నమోద్కైన వారు




సుమారు లక్ష మంది ఉంటే అందులో దాదాపు 45 వేల మంది మన మున్సిపల్ కార్మికులే వున్నారని గత వైసిపి ప్రభుత్వం తాము అధికారంలోకి వస్తే 6 నెలల్లో కాంట్రాక్ట్,ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని,సమాన పనికి సమాన వేతనం చెల్లిస్తామని హామీలను ఇచ్చిందని కాని ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ఆప్కాస్ ను తెచ్చిందని అయితే ఆప్కాస్ వల్ల కార్మికులకు ప్రైవేటు ఏజెన్సీల బెడద లేకుండా పోయిందని ప్రతి నెల జీతాలలో కోత లేకుండా 1 లేదా 2 వ తేదీలలో జీతాలు కార్మికుల చేతికి వస్తున్నాయని పిఎఫ్, ఇఎస్ఐ వాటా నిధులు దుర్వినియోగం కావడంలేదని ప్రైవేటు ఏజెన్సీల రోజువారీ వేదింపులు,బెదిరింపులు లేకుండా పోయాయన్నారు.ప్రైవేటు ఏజెన్సీలకు అధికారాలు ఇస్తే కార్మికులకు మళ్లీ కష్టాలు మొదలవుతాయని ఉద్యోగ భద్రత లేకుండా పోతుందని నిత్యం అభద్రతతో పనిచేయాల్సి వస్తుందని వేతనాలు సకాలంలో చెల్లించరని,పిఎఫ్,ఇఎస్ఐ నిధులు గోల్‌మాల్ అయ్యే ప్రమాదం కూడా ఉందని వారన్నారు.దళారీలు ఇష్టారాజ్యంగా మారుతారని కార్మికులు నిత్యం వేదింపులు,అక్రమ తొలగింపులు వంటి సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.కావున ఆప్కాస్ రద్దు ప్రతిపాదనలు వెంటనే విరమించాలని,ఆప్కాస్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని వారు అన్నారు.అదేవిధంగా ఇంజనీరింగ్ కార్మికులకు జీతాలు పెంచాలని,గత 17 రోజుల సమ్మె కాలపు ఒప్పందాలకు జీవోలు జారీ చేయాలని డిమాండ్ చేశారు.లేని యెడల ఉద్యమాలను ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవదానం, గోవిందు,ఏసు, ఆవులయ్య,చాపల రామాంజి,సిద్ధప్ప,చంద్ర, సురేష్,మహిళా కార్మికులు పాల్గొన్నారు.

# శక్తి యాప్ వలన కలిగే ప్రయోజనాల గురించి అవగాహన.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల క్రైమ్ ఏప్రిల్ 01:**



నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల తాలూకా సబ్ ఇన్స్పెక్టర్ ధనమ్మ ఆధ్వర్యంలో నంద్యాల పట్టణ కేంద్రంలోని గురురాజా బ్యాంక్ కోచింగ్ సెంటర్ నందు మహిళలపై జరిగే నేరాలు మరియు శక్తి యాప్ వలన కలిగే ప్రయోజనాల గురించి,సైబర్ క్రైమ్ ,100,112 టోల్ ఫ్రీ నంబర్ల గురించి, ఈవ్ టీజింగ్ తదితర అంశాల గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు ప్రస్తుతం సమాజంలో మహిళలపై జరుగుతున్న నేరాల గురించి వివరించి వాటి నుండి ఎలా రక్షించుకోవాలి అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం మహిళల రక్షణ కొరకు తీసుకొని వచ్చిన శక్తి యాప్ ను ప్రతి ఒక్కరు డౌన్లోడ్ చేసుకొని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఈ యాప్ వలన కలిగే ప్రయోజనాల గురించి వివరించడం జరిగింది. అంతేకాకుండా సైబర్ క్రైమ్ నేరాల బారిన పడకుండా స్వీయ రక్షణ తీసుకోవాలని ఎవరితోనూ మీ వ్యక్తిగత సమాచారం పంచుకోరాదని బ్యాంక్ లావాదేవీలకు సంబంధించిన విషయాలు ఓటిపి తదితర వాటిని ఎవరికి షేర్ చేయరాదని తెలియజేశారు.

# దుష్ప్రచారంతోనే భూవివాదం

● 400 ఎకరాలపై సుదీర్ఘ చర్చలో ప్రభుత్వం స్పష్టీకరణ

● మంత్రులు, పర్యావరణవేత్తలతో ముఖ్యమంత్రి సమీక్ష



**హైదరాబాద్,ఏప్రిల్ 01, ఆంధ్ర ప్రగతి :**

కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిపై ప్రతిపక్షాలు, విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్షించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, సీతక్క, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ కోదండరామ్, ప్రొఫెసర్ హరగోపాల్, పర్యావరణవేత్త నర్సింహారెడ్డి, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అధికారులు తదితరులు సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివాదానికి కారణమైన భూమిపై కూలంకషంగా చర్చ జరిగింది. అటు ప్రభుత్వం, ఇటు హెచ్‌సీయూ అధికారులు భూమికి సంబంధించి తమ వద్ద ఉన్న రికార్డులు, పత్రాల ఆధారంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆ భూమిపై పూర్తి హక్కులు తమకే ఉన్నాయని ప్రభుత్వం వాదనలు వినిపించింది. అక్కడ అభివృద్ధి పనులు చేపడితే ఉద్యోగ కల్పనకు పెద్దఎత్తున అవకాశాలు ఉంటాయని స్పష్టం చేసినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

మరోవైపు, అడవి అనగల అన్ని అర్హతలు ఆ ప్రాంతానికి ఉన్నాయని, ప్రస్తుతం ఉన్నట్లుగానే ఆ స్థలాన్ని ఉండనివ్వాలని హెచ్‌సీయూ అధికారులు, పర్యావరణవేత్తలు ప్రభుత్వానికి సూచించారు. అయితే, భూమిపై పూర్తి హక్కులు తమకే ఉన్నాయనే విషయాన్ని స్పష్టం చేసిన ప్రభుత్వం.. తమ అభీష్టం మేరకే ముందుకు వెళతామన్న విషయమై ఎలాంటి స్పష్టమైన నిర్ణయం వెలువర్చలేదు. అన్ని అంశాల్ని పరిగణనలోకి తీసుకుని తదుపరి అడుగు వేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత రెండు రోజులుగా ఈ భూమికి సంబంధించి ఆందోళనలు, ప్రతిపక్షాల విమర్శల నేపథ్యంలో ఈ సమావేశం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. సమావేశంలో చర్చించిన అంశాల ఆధారంగా ప్రభుత్వం తదుపరి చర్యలు చేపట్టనుంది.

కంచ గచ్చిబౌలిలోని సర్వే నంబర్ 25లో ఉన్న 400 ఎకరాల భూమి అన్యాక్రాంతం కాకుండా, ప్రభుత్వం న్యాయపరంగా కొట్లాడి సాధించుకున్నదని, ఇది ముమ్మాటికీ ప్రభుత్వ, ప్రజా విజయమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. పదేళ్లపాటు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ ఆ భూమిని పూర్తిగా గాలికొదిలేసిందని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డితో సమీక్ష తర్వాత మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌లతో కలిసి సచివాలయంలో ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వహించి, భూమికి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. "హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయానికి సంబంధించి ఇంచు భూమిని కూడా మా ప్రభుత్వం గుంజుకోలేదు. కంచ గచ్చిబౌలిలోని సర్వే నంబర్ 25లో ఉన్న 400 ఎకరాలు యూనివర్సిటీకి సంబంధించినది కాదు. ఈ భూమిని ప్రభుత్వం లాక్కుని ప్లాట్లు చేసి, విక్రయించుకుంటోందంటూ ప్రచారం జరుగుతోంది. ఈ భూమి మాదేనని హెచ్‌సీయూ భావిస్తోంది. కానీ, 2004 జనవరి 31న అప్పటి టీడీపీ ప్రభుత్వం ఈ భూమిని బిల్లీరావు ప్రాతినిధ్యం వహించిన ఐఎంజీ ఫ్లోరిడాకు చెందిన ఐఎంజీ భారత్ అనే క్రీడా నిర్వహణ సంస్థకు కేటాయించింది. దానికి బదులుగా గోపనపల్లిలోని సర్వే నంబర్లు 36, 37ల్లోని 397 ఎకరాలను యూనివర్సిటీకి బదలాయించింది. దీనిపై అప్పటి వర్సిటీ రిజిస్ట్రార్, శేరిలింగంపల్లి ఎమ్మార్వో సంతకాలు చేశారు. అయితే, ఐఎంజీ భారత్ అక్కడ ఎలాంటి అభివృద్ధి కార్యకలాపాలను ప్రారంభించకపోవడంతో 2006 నవంబరు 21న అప్పటి వైఎస్ఆర్ ప్రభుత్వం ఆ కేటాయింపును రద్దు చేసింది.

దీనిపై ఐఎంజీ భారత్ హైకోర్టులో సవాల్ చేసింది. ఈ రిట్ పిటిషన్‌పై అప్పటి ముఖ్యమంత్రులు రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్‌కుమార్ రెడ్డి న్యాయస్థానంలో సీనియర్ అడ్వకేట్లను నియమించి ప్రభుత్వ వాదనలు వినిపించేలా చేశారు. కానీ, అస్తిత్వం, ఆత్మగౌరవం కోసం దశాబ్దాలుగా పోరాటం చేసి తెచ్చుకున్న తెలంగాణలో అధికారంలోకి వచ్చిన గత పాలకులు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోని ఈ భూమిని తిరిగి స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు చేయలేదు. పదేళ్లపాటు అధికారంలో ఉండి కూడా ఆ భూమిని పట్టించుకోకుండా గాలికొదిలేశారు. కోట్లాది రూపాయల విలువైన ఈ భూమి ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉంటే.. దానిని తమ చేతుల్లోకి తెచ్చుకోవచ్చన్న కుట్ర చేశారు. అందుకే న్యాయస్థానంలో కొట్లాడలేదు. కానీ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ విలువైన భూమిని రాష్ట్ర సంపద, ప్రజల ఆస్తిగా భావించి, స్వాధీనం చేసుకోవాలని నిర్ణయించింది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన క్యాబినెట్ సమావేశమై భూమి స్వాధీనానికి న్యాయ పోరాటం చేయాలని యోచించింది. ఆ మేరకు న్యాయవాదులను నియమించి విజయం సాధించింది. ఇది ప్రభుత్వ, ప్రజా విజయం" అని భట్టి విక్రమార్క వివరించారు. విలువైన భూమిని కాపాడినందుకు ప్రభుత్వాన్ని అభినందించాల్సిందిపోయి... ప్రతిపక్షాలు విమర్శించడం విడ్డూరంగా ఉందని తప్పుబట్టారు. లక్షలాదిమంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న తాపత్రయంతో ఈ భూమిని రెవెన్యూ శాఖ నుంచి టీజీఐఐసీకి అప్పగించామని, ఇందులో ఎవరికీ ఎలాంటి వ్యక్తిగత స్వార్థం లేదని స్పష్టం చేశారు. టీజీఐఐసీ తయారు చేసిన డ్రాఫ్ట్ లే అవుట్‌లో ఈ భూమిలోని సహజసిద్ధమైన రాక్ ఫార్మేషన్స్, మష్రూమ్ రాక్‌ను మినహాయించామన్నారు. భూమిని కాపాడి ప్రజలకు ఆస్తిగా ఇవ్వడానికి ప్రజా ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని కొన్ని రాజకీయ పార్టీలు, వాటి మీడియా సంస్థలు సోషల్ మీడియా ద్వారా పెద్ద ఎత్తున చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు అర్థం చేసుకుని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కొంతమంది వ్యక్తుల ప్రయోజనాల కోసం రాష్ట్ర సంపదను తాకట్టు పెట్టబోమని, ప్రజల ఆస్తిని వారి చేతుల్లోకి పోనివ్వబోమని చెప్పారు.

కంచ గచ్చిబౌలి భూమిపై నాలుగైదు రోజులుగా అబద్ధాలు ప్రచారం చేస్తున్న బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల ఫెవికాల్ బంధాన్ని ప్రజలు గమనిస్తున్నారని మంత్రి పొంగులేటి మండిపడ్డారు. పదేళ్లపాటు పాలించిన బీఆర్ఎస‌కు ఈ భూమిని కాపాడాలన్న ఆలోచన రాలేదని విమర్శించారు. భూమిని వారి సంస్థలకు అప్పగించుకునే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఇప్పుడు పర్యావరణం గురించి మాట్లాడుతున్నారని, అప్పట్లో హైరైజ్ భవన నిర్మాణాలకు అనుమతి ఇచ్చినప్పుడు పక్షులు, జంతువుల గురించి ఎందుకు ఆలోచించలేదని ప్రశ్నించారు. జంతువులు చనిపోయినట్లు తప్పుడు వీడియోలు సృష్టిస్తున్నారని, ఇది నీచాతి నీచమైన ప్రచారమని తప్పుబట్టారు. ఇప్పటి వరకు వర్సిటీలో పక్షులు, జంతువులు చనిపోయినట్లు చిన్న ఘటన కూడా చోటు చేసుకోలేదన్నారు. వర్సిటీకి ఎంత భూమి ఉంటే... అంత భూమికి టైటిల్ డీడ్ ఇవ్వాలని తమ ప్రభుత్వం ఆలోచిస్తోందన్నారు.

కంచ గచ్చిబౌలి భూములపై బీఆర్ఎస్, బీజేపీ తమ స్వార్థ రాజకీయాల కోసం అందరినీ తప్పుదోవ పట్టిస్తున్నాయని మంత్రి శ్రీధర్‌బాబు మండిపడ్డారు. రాష్ట్ర ప్రగతిని అడ్డుకునేలా రాజకీయాలు చేయడం మంచిది కాదని హితవు పలికారు. వర్సిటీకి చెందిన ఇంచు భూమిని కూడా ప్రభుత్వం కబ్జా చేయలేదన్నారు. ఇప్పటి వరకు ఒక్క ఎకరంపై కూడా వర్సిటీకి చట్టబద్ధ హక్కులు లేవని, ఈ సమస్యను పరిష్కరించాలని విద్యార్థులు, సిబ్బంది ఎప్పటి నుంచో కోరుతున్నారని తెలిపారు. కానీ.. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు పట్టించుకోలేదని, ఇప్పుడేమో పని గట్టుకుని తమ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తోందని విమర్శించారు. వారం రోజుల కిందట వర్సిటీ వీసీ, రిజిస్ట్రార్‌తో తాము ప్రత్యేకంగా సమావేశమయ్యామని, వారి విజ్ఞప్తి మేరకు దాదాపు 1500 ఎకరాల యూనివర్సిటీ భూములపై చట్టబద్ధ హక్కులు కల్పించేందుకు చొరవ తీసుకుంటున్నామని వెల్లడించారు.

# కక్షపూరిత కేసులకు భయపడేది లేదు

## మా కుటుంబంపై కక్షతో వరుస కేసులు - అయినా జగన్ వెంటే నడుస్తామన్న పేర్ని నాని

**మచిలీపట్నం, ఏప్రిల్ 01, ఆంధ్ర ప్రగతి :**

తమపై ఎన్ని కక్షపూరిత కేసులు పెట్టినా భయపడేది లేదని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు. మంగళవారం మచిలీపట్నంలోని తన నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలో సివిల్ స్లపై శాఖలో ఎన్నడూ లేని విధంగా తమపై క్రిమినల్ కేసులు పెడుతున్నారంటూ వాపోయారు. అసలు చట్టం ప్రకారం ఎవరిపై పెట్టకూడని కేసులు తన కుటుంబంపై పెడుతున్నారని ఆయన మండిపడ్డారు. ఇలాంటి వేధింపులు తనకు కొత్తేం కాదని.. కేసులకు భయపడేది లేదని తేల్చి చెప్పారు. ఎన్ని వేధింపులకు గురి చేసినా మాజీ సీఎం జగన్ ను వీడేది లేదని తేల్చి చెప్పారు. సివిల్ స్లపై శాఖ మంత్రి స్వయంగా వెళ్లి టన్నుల కొద్దీ రేషన్ బియ్యాన్ని పట్టుకుంటే వారిపై ఎందుకు క్రమినల్ కేసులు పెట్టలేదని ఆయన ప్రశ్నించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెళ్లి సీజ్ ది షిప్ అన్న కేసుల్లో కూడా ఎందుకు క్రిమినల్ సెక్షన్లు పెట్టలేదని అడిగారు. తనపై పెట్టింది



వేధింపులు కేసు మాత్రమే అని.. అది చట్టం ప్రకారం క్రిమినల్ కేసు కాదన్నారు. ఇలాంటి బెదిరింపులకు తాను ఎన్నడూ భయపడలేదని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ నేతల ఇళ్ల చుట్టూ పోలీసులే ఉంటున్నారని.. అరెస్ట్ చేయడమే వారి పనిగా మారిపోయిందన్నారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా జగన్ వెంటే ఉంటామని పేర్ని నాని తెలిపారు. కూటమి తప్పుల్ని ఎండగడుతూనే ఉంటామని అన్నారు. వైఎస్ఆర్ సిపి నుంచి తప్పుకునే ప్రసక్తే లేదని తెలియజేశారు. ఓటేసి గెలిపించిన ప్రజలకు మేలు చేయకుండా వ్యవస్థలను వేధింపులకు వాడుకుంటున్నారని మండి పడ్డారు. ప్రభుత్వానికి జరిగిన నష్టానికి రెట్టింపు సొమ్ము జమ చేశామని చెప్పారు. తన భార్యపై తప్పుడు సెక్షన్లు పెట్టి అరెస్ట్ చేయాలని చూశారని, ఆ సెక్షన్లు వర్తించవని జిల్లా కోర్టు బెయిల్ మంజూరు చేసిందని పేర్కొన్నారు. తమ కుటు-ంబంపై తప్ప ఇప్పటివరకు ఎవరిపైనా క్రిమినల్ కేసు లేదని, 'స్వయంగా పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెళ్లి 22 వేల టన్నుల బియ్యం పట్టుకున్నా కేసు లేదని అన్నారు. సీజ్ ద గోడౌన్ అన్నా ఎవరిపైనా క్రిమినల్ కేసు లేదని, వారిపై పెట్టింది కేవలం సిక్స్ఎ కేసు మాత్రమేనని పేర్నినాని స్పష్టం చేశారు.

# ఎవరీ డాక్టర్ పాండా


● ఏషియన్ హార్ట్ ఇనిస్టిట్యూట్ చైర్మన్

● క్లిష్టమైన కార్డియాక్ సర్జరీల స్పెషలిస్ట్ ● అంతర్జాతీయ స్థాయిలో మంచి పేరు

● మన్మోహన్ సింగ్' కు చేసింది ఈయనే ● కొడాలికి వైద్యమందిస్తున్నదీ పాండానే

**ఏప్రిల్ 01, ఆంధ్ర ప్రగతి :**

గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్న మాజీ మంత్రి కొడాలి నానికి మెరుగైన చికిత్స కోసం ఆయనను కుటుంబ సభ్యులు ముంబైలోని ఏషియన్ హార్ట్ ఇనిస్టిట్యూట్ కు తరలించిన తర్వాత దేశవ్యాప్తంగా మరోసారి డాక్టర్ రమాకాంత్ పాండా పేరు తెరపైకి వచ్చింది. ఇంతకీ ఎవరీ డాక్టర్ పాండా అంటూ పొలిటికల్ సర్కిల్స్ లో చర్చ జరుగుతోంది. డాక్టర్ పాండా ఏషియన్ హార్ట్ ఇనిస్టిట్యూట్ కు చైర్మన్ గా ఉన్నారు. గుండె సంబంధిత సర్జరీలు చేయడంలో ఆయనకు చాలా అనుభవం ఉంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలోనూ మంచి పేరు ప్రఖ్యాతలున్నాయి. గతంలో 2009లో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు డాక్టర్ పాండానే శస్త్రచికిత్స చేశారు. అత్యంత సంక్లిష్టమైన కార్డియాక్ సర్జరీలను విజయవంతంగా చేయగలరనే పేరు డాక్టర్ పాండాకు ఉంది. కొడాలి నానికి కూడా డాక్టర్ పాండానే వైద్యం అందిస్తున్నట్టుగా తెలుస్తోంది. గత మార్చి 26వ తేదీన గ్యాస్ట్రిక్ సమస్యతో బాధపడుతూ హైదరాబాద్ లోని ఏఐజీ ఆసుపత్రిలో కొడాలి నాని చేరిన సంగతి తెలిసిందే. అక్కడి వైద్యులు పరీక్షలు చేయగా కొడాలికి గుండె సంబంధిత సమస్యలు కూడా ఉన్నట్టు తేలింది. గుండెకు రక్తం సరఫరా చేసే మూడు రక్తనాళాల్లో బ్లాక్స్ ఉన్నాయని వైద్యులు గుర్తించారు. ఇలాంటి పరిస్థితుల్లో సాధారణంగా బైపాస్ సర్జరీ చేస్తారు. ఈ నేపథ్యంలో కొడాలికి మెరుగైన వైద్యం అందించేందుకు ముంబైలోని ఏషియన్ హార్ట్ ఇనిస్టిట్యూట్ కు తరలించినట్టుగా తెలుస్తోంది. 2022 సెప్టెంబరులో మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ కూడా గుండె నొప్పితో బాధపడ్డారు. మొదట అమలాపురం, ఆ



తర్వాత హైదరాబాద్ లో వైద్యం అందించిన తర్వాత మెరుగైన వైద్యం కోసం ముంబైలో ఏషియన్ హార్ట్ ఇనిస్టిట్యూట్ కు తరలించడం జరిగింది. ఆయనకు గుండెలో ఆరు చోట్ల రక్తనాళాలు బ్లాక్ కావడంతో డాక్టర్లు ఓపెన్ హార్ట్ సర్జరీ చేశారు. ఆ తర్వాత కొద్దిరోజులకు విశ్వరూప్ కోలుకోవడంతో డిశ్చార్జ్ చేశారు. కొడాలి కూడా ప్రస్తుతం ఇదే ఆసుపత్రిలో చేరారు.

# బాలిక హత్య కేసు.. నిందితుడికి ఉరిశిక్ష విధించిన చోడవరం కోర్టు

**అనకాపల్లి , ఏప్రిల్ 01, ఆంధ్ర ప్రగతి :**

పదేళ్ల క్రితం తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఏడేళ్ల చిన్నారి హత్య కేసులో బుధవారం అనకాపల్లి జిల్లా చోడవరం కోర్టు సంచలన తీర్పును వెల్లడించింది. ఈ కేసులో నిందితుడు శుభాచారి శేఖర్(31)కు న్యాయస్థానం ఉరిశిక్ష విధించింది.

దేవరాపల్లికి చెందిన శేఖర్‌కు మరణశిక్ష విధిస్తూ 9వ అదనపు జిల్లా జడ్జి కె.రత్నకుమార్ ఈ మేరకు తీర్పునిచ్చారు. 2015లో ఏడేళ్ల బాలికను బీరు సీసాతో నిందితుడు గొంతుకోసి హత్య చేశాడు. సుదీర్ఘ విచారణ అనంతరం అతనిపై నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఉరిశిక్ష విధించారు. చోడవరం కోర్టు చరిత్రలో మరణశిక్ష విధిస్తూ తీర్పు వెలువరించడం ఇదే మొదటిసారి.

# జిల్లాలో ప్రశాంత వాతావరణంలో పదవతరగతి పరీక్షలు నిర్వహణ

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలుఏప్రిల్ 01, ఆంధ్ర ప్రగతి :**

కర్నూలు, జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.మంగళవారం ఉదయం నగరంలోని పాత పోలీస్ కంట్రోల్ రూమ్ సమీపంలో ఉన్న దామోదరం సంజీవయ్య స్మారక మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని, ఎలాంటి మాస్ కాపీయింగ్ కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య పరీక్షలు ముగిశాయని తెలిపారు. ఎస్ ఎస్ సి పబ్లిక్ పరీక్షల్లో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఇన్విజిలేటర్లు కి కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించారన్నారు. ఈ ఏడాది పరీక్షలను దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తులో ఏ చిన్న ఘటన కూడా జరగకుండా జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ విద్యాధికారులకు సూచించారు. తనిఖీ బృందాలు విస్తృతంగా తనిఖీలు నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారని అన్నారు. ఈ ఏడాది సమస్యాత్మక కేంద్రాలలోనూ ఏ చిన్న ఘటన జరగకుండా పరీక్షలు నిర్వహించామని కలెక్టర్ వివరించారు.

# వైద్యం వ్యాపారంగా మారింది

### దాని పవిత్రతను కొనసాగించాలి

### ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్



**విజయవాడ,ఏప్రిల్ 01, ఆంధ్ర ప్రగతి :** గతంలో పోలిస్తే.. ఇప్పుడు వైద్యం వ్యాపారంగా మారిందని ఏపీ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు.. విజయవాడలో జరిగిన ఏపీ మెడికల్ కౌన్సిల్ లో నామినేటెడ్ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ ఆరుగురు సభ్యులను నామినేటెడ్ పోస్టుల్లో ఎన్నుకున్నాం.. వారందరికీ అభినందనలు తెలియ జేస్తున్నాను... మంచి అనుభవం కలిగిన డాక్టర్లను ప్రభుత్వం ఎన్నుకుందన్నారు.. తరతరాలుగా వైద్యుల్ని దేవుడు పోల్చేవారు.. ఇదివరకు పోలిస్తే ఇప్పుడు వైద్యం వ్యాపారంగా మారిందన్న ఆయన.. డాక్టర్లు రోగులను మానవత దృష్టితో చూడాలని సూచించారు.. వైద్యవృత్తి విలువలు పల్చబడ్డాయి.. అవసరం లేకుండానే ఎక్సరేలు, సిటీ- స్కానింగ్, ఎంఆర్ఐ స్కానింగ్ లు తీస్తున్నారు.. అలాగే నార్మల్ డెలివరీ చేయడం మానేశారు.. అవసరం లేకపోయినా ఆపరేషన్ చేస్తున్నారు.. ప్రభుత్వ డాక్టర్లు గానీ.. ప్రైవేట్ డాక్టర్లు గానీ నార్మల్ డెలివరీస్ చేస్తే బాగుంటుందన్నారు.. ప్రజలు కూడా రకరకాల టెస్టులు రాస్తేనే మాకు సరిగ్గా డాక్టర్లు చూశారని అపోహలో ఉన్నారని వ్యాఖ్యానించారు మంత్రి సత్యకుమార్.. అటు-వంటి వారికి అవగాహన కల్పించాలి.. వచ్చిన పేషెంట్ ను చిరునవ్వుతో డాక్టర్లు స్వాగతం పలకాలని సూచించారు.. డాక్టర్లు సర్టిఫికెట్లను ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి రెన్యువల్ చేసుకోవాలి.. కొత్త కౌన్సిల్, ఏపీఎంసీ సర్టిఫికెట్స్ రెన్యువల్ మీద ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు.. ఫారెన్ రిటర్న్ మెడికల్ గ్రాడ్యుయేట్స్ ఎక్కువగా రిజిస్ట్రేషన్ చేసుకోవడం లేదు.. నేషనల్ మెడికల్ కౌన్సిల్ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఏపీఎంసీ సభ్యులుగా డాక్టర్ గోగినేని సుజాత, డాక్టర్ కె.వి.సుబ్బానాయుడు, డాక్టర్ డి.శ్రీహరిబాబు, డాక్టర్ స్వర్ణగీత, ఎస్.కేశవరావు బాబు, డాక్టర్ సి.మల్లీశ్వరి ప్రమాణస్వీకారం చేయగా వారికి అభినందనలు తెలిపారు.. రాష్ట్రంలో ఆరోగ్య సంరక్షణ సేవలను మెరుగుపరచడానికి, నైతిక ప్రమాణాలను కాపాడటానికి ప్రభుత్వం కట్టు-బడి ఉందని చెప్పడానికి నిపుణులైన వైద్యులను ఏపీఎంసీ సభ్యులుగా నియమించడమే నిదర్శనం. అందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి కృషి చేయాలని, వైద్య రంగాన్ని ఆదర్శనీయంగా నిలపాలని కొత్తగా ప్రమాణస్వీకారం చేసిన సభ్యులను ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ కోరారు..

--------------------

# కాంగ్రెస్ పాలనలో రైతుల కళ్లల్లో నీళ్లు

### ఇలాంటి దుస్థితి వస్తుందనుకోలేదు

### రజతోత్సవ సభపై వరంల్ నేతలో కేసీఆర్ చర్చ

**గజ్వేల్,ఏప్రిల్ 01, ఆంధ్ర ప్రగతి :** కాంగ్రెస్ పాలన అంటేనే వింతైన పాలన అని.. రాష్ట్రంలో మార్పు కోరుకున్న రైతుల కళ్లలో కన్నీళ్లే మిగిలాయని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. తెలంగాణ రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని.. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజానీకానికి మనోధైర్యం ఇచ్చే విధంగా బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఉండాలని అన్నారు. వరంగల్ బహిరంగ సభ తర్వాత గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ కమిటీలు వేసి.. ఆ తర్వాత శిక్షణ తరగతులు నిర్వహిస్తామని పేర్కొన్నారు. భారాస రజతోత్సవ సభ కోసం జనం ఆతృతతో ఎదురుచూస్తున్నారని భారాస అధినేత కేసీఆర్ అన్నారు. పార్టీ బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తారని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ నేతలతో కేసీఆర్ మంగళవారం సమావేశమయ్యారు. బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటకు ఎల్కతుర్తిలో బహిరంగ సభకు భూమిపూజ చేయనున్నట్లు కేసీఆర్ వెల్లడించారు. సభకు వచ్చే జనానికి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు- చేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశర చేశారు. కాంగ్రెస్ పాలన వింతంగా ఉందని కేసీఆర్ వ్యాఖ్యానించారు. మార్పు కోరుకున్న రైతుల కళ్లల్లో కన్నీళ్లే మిగిలాయన్నారు. రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా తాను ఊహించలేదని చెప్పారు. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



## ఆర్చర్లు ధీరజ్, చికితకు వీసా కష్టాలు

ఆర్చరీ వరల్డ్‌కప్ స్టేజ్-1 పోటీల్లో పాల్గొనాల్సిన తెలుగు ఆర్చర్లు బొమ్మదేవర ధీరజ్, తానిపర్తి చికితరావుకు వీసా కష్టాలు మొదలయ్యాయి. అమెరికా ఆతిథ్యమిస్తున్న ఈ వరల్డ్‌కప్ టోర్నీ ఈనెల 8న ప్రారంభం కానుంది. జ్యోతి సురేఖ, ధీరజ్, చికిత సహా 23 మంది భారత ఆర్చర్లు బరిలోకి దిగుతున్నారు. వీరిలో ధీరజ్, చికితతో పాటు మరో 9మంది వీసాలకు దరఖాస్తు చేస్తున్నప్పుడు సాంకేతిక ఇబ్బందులు తలెత్తాయి. దీంతో నిర్దిష్ట గడువులోపు దరఖాస్తులు పంపకపోవడంతో వీసాలు మంజూరు కాలేదు. ఈనెల 5వ తేదీలోపు అక్కడికి చేరుకోవాలి. విమాన టిక్కెట్లు బుక్ అయ్యాయి కానీ వీసాలు మంజూరవలేదు. తెలుగు రాష్ట్రాల కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రామ్మోహన్ నాయుడు, చంద్రశేఖర్ ఈ విషయంలో చొరవ తీసుకోవాలని ఆర్చర్లు సోషల్ మీడియా ద్వారా విజ్ఞప్తి చేశారు. కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జయశంకర్‌తో మాట్లాడి తమకు వీసాలు వచ్చేలా చూడాలని కోరుతున్నారు.

## యువ స్కేటర్ దొంతారా గ్రీష్మను అభినందించిన సీఎం చంద్రబాబు

తైవాన్‌లో జరిగిన ఆర్టిస్టిక్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్‌లో పాల్గొని మూడు బంగారు పతకాలు కైవసం చేసుకున్న విశాఖ నగరానికి చెందిన దొంతారా గ్రీష్మను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. విశాఖకు చెందిన యువ స్కేటర్ దొంతారా గ్రీష్మ మూడు విభాగాల్లో బంగారు పతకాలు సాధించడం రాష్ట్రానికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలతో గ్రీష్మ రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకువస్తుందని ఆకాంక్షించారు.

గత నెల 25 నుంచి 30 వరకు ఛాంపియన్ షిప్ పోటీలు జరిగాయి. గ్రీష్మ పెయిర్, పెయిర్ డ్యాన్స్, క్వార్టెట్ విభాగాల్లో పోటీ పడి మూడు బంగారు పతకాలను కైవసం చేసుకుంది. అంతే కాకుండా మరో రెండు ఈవెంట్లలో నాలుగో స్థానంలో నిలిచింది. ఈ 16 ఏళ్ల యువ స్కేటర్ ప్రస్తుతం విశాఖ వ్యాలీ స్కూల్‌లో ప్లస్ టు చదువుతోంది.



# హెచ్‌సీఏ, సన్ రైజర్స్ హైదరాబాద్ వివాదం ముగిసింది!

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ), సన్ రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) మధ్య ఉప్పల్ స్టేడియం కాంప్లిమెంటరీ టిక్కెట్ల వివాదం సద్దుమణిగింది. ఇరువైపుల ప్రతినిధులు మంగళవారం నాడు సమావేశమయ్యారు. ఒప్పందం ప్రకారం 10 శాతం టిక్కెట్లు కేటాయిస్తామని సన్ రైజర్స్ హైదరాబాద్ స్పష్టం చేసింది.గతంలో మాదిరిగానే అన్ని కేటగిరీల్లో పాసులు ఇవ్వాలని హెచ్‌సీఏ కోరింది. సన్ రైజర్స్ హైదరాబాద్ సీఈవో షణ్ముగంతో ఇరువర్గాల ప్రతినిధులు టెలిఫోన్‌లో సంభాషించారు. టిక్కెట్ల కేటాయింపు యథావిధిగా కొనసాగుతుందని ఆయన హామీ ఇచ్చారు. దీంతో టిక్కెట్ల వివాదానికి ముగింపు పలికినట్లయింది. సమస్య పరిష్కారమైన అనంతరం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ మోహన్ రావు స్పందించారు. తెలంగాణ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం, సన్ రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యం, హెచ్‌సీఏ ప్రతినిధులు వెంటనే స్పందించి పరిష్కార దిశగా చర్యలు చేపట్టారని, వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానని ఆయన ట్వీట్ చేశారు. మనమందరం కలిసి ఉప్పల్‌లో జరగనున్న ఐపీఎల్ మ్యాచ్ లను విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు.

# లఖ్‌నవూపై పంజా

### చెలరేగిన ప్రభ్‌సిమ్రన్, శ్రేయాస్

### అర్ష్‌దీపనకు మూడు వికెట్లు కింగ్స్ చేతిలో పంత్‌సేన ఓటమి



లఖ్‌నవూ: ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్ అదరగొడుతోంది. బౌలింగ్, బ్యాటింగ్‌లో తిరుగులేని ప్రదర్శన కనబర్చుతూ ప్రత్యర్థులకు సవాల్ విసురుతోంది. ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్ (34 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సర్లతో 69), కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ (30 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లతో 52 నాటౌట్) మెరుపు అర్ధసెంచరీలతో మంగళవారం లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ 8 వికెట్ల తేడాతో గెలిచింది. పంజాబ్‌కిది వరుసగా రెండో విజయం. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన లఖ్‌నవూ 20 ఓవర్లలో 7 వికెట్లకు 171 పరుగులు చేసింది. నికోలస్ పూరన్ (30 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సర్లతో 44), ఆయుష్ బదోని (33 బంతుల్లో ఓ ఫోర్, 3 సిక్సర్లతో 41), మార్‌క్రమ్ (18 బంతుల్లో 4 ఫోర్లు, సిక్సర్‌తో 28), అబ్దుల్ సమద్ (12 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సర్లతో 27) రాణించారు. ఛేదనలో పంజాబ్ 16.2 ఓవర్లలో 2 వికెట్లకు 177 పరుగులు చేసి గెలిచింది. నేహల్ వధేరా (25 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లతో 43 నాటౌట్) చెలరేగాడు. స్పిన్నర్ దిగ్వేష్‌కు రెండు వికెట్లు దక్కాయి. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా ప్రభ్‌సిమ్రన్ నిలిచాడు.

బ్యాటర్ల దూకుడు: ఛేదనలో పంజాబ్ ఆది నుంచే దూసుకెళ్లింది. ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ లఖ్‌నవూ బౌలర్లను ఆడేసుకున్నాడు. ఎలాంటి బంతినైనా ఎడాపెడా బాదేస్తూ బౌండరీల వరద పారించాడు. శ్రేయాస్, నేహల్ వధేరా సైతం బ్యాట్లు ఝుళిపించడంతో మరో 22 బంతులుండగానే పంజాబ్ గెలుపు సంబరాలు చేసుకుంది. తొలి ఓవర్‌లోనే సిమ్రన్ 4,6తో పరుగులకు తెర లేపాడు. మరో ఓపెనర్ ప్రియాన్ష్ (8)ను మూడో ఓవర్‌లో స్పిన్నర్ దిగ్వేష్ అవుట్ చేసినా సిమ్రన్ జోరు ఆగలేదు. బిష్ణోయ్ ఓవర్‌లో అతను వరుసగా 4,4,6 బాదగా జట్టు పవర్‌ప్లేలో 62/1 పరుగులు సాధించింది. మరో ఎండ్‌లో శ్రేయాస్ చక్కటి సహకారం అందిస్తూ ఎక్కువగా ప్రభ్‌సిమ్రన్‌కే స్ట్రయికింగ్ వచ్చేలా చూశాడు. ఈక్రమంలో ప్రభు 23 బంతుల్లోనే హాఫ్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. ఈ మైదానంలో ఎవరికైనా ఇదే ఫాస్టెస్ట్ ఫిఫ్టీ కావడం విశేషం.అయితే చక్కటి షాట్లతో దూసుకెళుతున్న అతడిని 11వ ఓవర్‌లో దిగ్వేష్ దెబ్బతీశాడు. ఆ ఓవర్ తొలి బంతికి సిమ్రన్ ఆడిన స్లాగ్ స్వీప్ సిక్సర్ ఖాయమనిపించినా.. బదోని బంతిని లోనికి విసిరి రోప్ దాటాడు. అంతలోనే బిష్ణోయ్ ఆ బాల్‌ను అందుకున్నాడు. ఆ తర్వాత కూడా పంజాబ్ జోరు తగ్గలేదు. శ్రేయాసతో పాటు నేహల్ ఎదురుదాడికి దిగాడు. 14వ ఓవర్‌లో వధేరా 6,4,6తో బిష్ణోయ్ 16 రన్స్ సమర్పించుకున్నాడు. అటు శ్రేయాస్ తర్వాతి ఓవర్‌లోనే 4,6 బాదడంతో పంజాబ్ ఛేదన సులువైంది. ఇక 30 బంతుల్లో 17 రన్స్ కావాల్సిన వేళ వధేరా 16వ ఓవర్‌లోనే 6,6,4తో 16 రన్స్ రాబట్టగా.. శ్రేయాస్ సిక్సర్‌తో మ్యాచ్‌ను ముగించాడు. అలాగే 30 బంతుల్లోనే అజేయ హాఫ్ సెంచరీని కూడా పూర్తి చేశాడు.

ఆదుకున్న పూరన్-బదోని: టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లఖ్‌నవూ ఇన్నింగ్స్ పేలవంగా ఆరంభమైంది. పంజాబ్ బౌలర్ల పకడ్బందీ బంతులకు 35 పరుగులకే 3 వికెట్లను కోల్పోయింది. అయితే నికోలస్ పూరన్, ఆయుష్ బదోని అండగా నిలిచే ప్రయత్నం చేయడంతో జట్టు స్కోరు ఫర్వాలేదనిపించింది. ఫామ్‌లో ఉన్న ఓపెనర్ మార్ష్‌ను పేసర్ అర్ష్‌దీప్ తొలి ఓవర్‌లో గోల్డెన్ డకౌట్‌గా అవుట్ చేశాడు. అటు మరో ఓపెనర్ మార్‌క్రమ్ మూడో ఓవర్‌లో మూడు ఫోర్లతో 13 రన్స్ రాబట్టాడు. తర్వాతి ఓవర్‌లోనే వరుసగా 4,6తో వహ్వా అనిపించినా అతడిని ఫెర్గూసన్ బౌల్డ్ చేశాడు. దీంతో రెండో వికెట్‌కు పూరన్‌తో మార్‌క్రమ్ 31 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఇక కెప్టెన్ పంత్ (2) మరోసారి తీవ్రంగా నిరాశపరిచాడు. మ్యాక్స్‌వెల్ ఓవర్‌లో అతడు చాహల్‌కు క్యాచ్ ఇవ్వడంతో జట్టు పవర్‌ప్లేలో 39/3 స్కోరుతో నిలిచింది. తొలి ఓవర్‌లోనే క్రీజులోకి వచ్చిన పూరన్ పరిస్థితులకు తగ్గట్టు ఆరంభంలో సంయమనం చూపాడు. కాస్త కుదురుకున్నాక బ్యాట్ ఝుళిపిస్తూ పదో ఓవర్‌లో 4,4,6తో చెలరేగి 15 రన్స్ రాబట్టాడు. ఆ వెంటనే స్టొయినిస్ ఓవర్‌లో 6,4 బాదాడు. కానీ అతను మరింత ప్రమాదకరంగా మారకముందే 12వ ఓవర్‌లో పూరన్‌ను చాహల్ వెనక్కిపంపాడు. దీంతో నాలుగో వికెట్‌కు బదోనితో అతను జోడించిన 54 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. అనంతరం మిల్లర్ (19) స్వల్ప స్కోరుకే వెనుదిరిగినా బదోని-సమద్ జోడీ వేగంగా ఆడి ఆరో వికెట్‌కు 47 పరుగులు జత చేర్చింది. ముఖ్యంగా సమద్ 18వ ఓవర్‌లో 6,4,4తో పాటు బదోని 4తో 20 రన్స్ సమకూరాయి. వీరి జోరుకు జట్టు స్కోరు కూడా 150 దాటింది. కానీ చివరి రెండు ఓవర్లలో పంజాబ్ బౌలర్లు నియంత్రించారు. 19వ ఓవర్‌లో పేసర్ జాన్సెన్ 8 పరుగులే ఇవ్వగా.. ఆఖరి ఓవర్‌లో బదోని, సమద్‌ల వికెట్లు తీసిన అర్ష్‌దీప్ 7 పరుగులే ఇచ్చాడు



# అయ్యర్‌కు మళ్లీ సెంట్రల్ కాంట్రాక్ట్

న్యూఢిల్లీ: భారత జట్టు చాంపియన్స్ ట్రోఫీ నెగ్గడంలో కీలకపాత్ర పోషించిన స్టార్ బ్యాటర్ శ్రేయాస్ అయ్యర్‌కు మళ్లీ బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ దక్కే అవకాశాలున్నాయి. దేశవాళీ క్రికెట్ ఆడా లనే బోర్డు సూచనలను పెడచెవిన పెట్టడంతో 2023-24కు గాను అయ్యర్‌తోపాటు ఇషాన్ కిషన్‌కు బోర్డు కాంట్రాక్ట్‌లు దక్కలేదు. కానీ, శ్రేయాస్ మళ్లీ జాతీయ జట్టులో చోటు దక్కించుకోవడంతో అతడిపై సానుకూల దృక్పథం ఏర్పడింది. దీంతో త్వరలో ప్రకటించనున్న 2024-25 కాంట్రాక్ట్‌ల జాబితాలో అయ్యర్ పేరు ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇషాన్ మాత్రం మరికొన్ని రోజులు వేచిచూడాల్సిన పరిస్థితి. ఇప్పటికే టీ20లకు గుడ్‌బై చెప్పిన సీనియర్లు రోహిత్ శర్మ, కోహ్లీలకు మరోసారి ఏం కాంట్రాక్ట్ ఖాయమని తెలుస్తోంది. మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తికి కూడా బోర్డు కాంట్రాక్ట్ దక్కనున్నట్టు సమాచారం.



# దమ్ముంటే నా సినిమా బ్యాన్ చేయండి : నాగవంశీ

టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత నాగవంశీ నిర్మాణంలో వచ్చిన తాజా చిత్రం మ్యాడ్ స్క్వేర్. సూపర్ హిట్ చిత్రం మ్యాడ్ సినిమాకు సీక్వెల్‌గా వచ్చిన ఈ చిత్రం ఉగాది కానుకగా మార్చి 28న ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. అయితే ఈ మూవీ టికెట్ రేట్లు ఎక్కువగా ఉన్నాయని.. సినిమా బాగాలేకున్న మేకర్స్ ఫేక్ కలెక్షన్స్ చూపిస్తున్నారని కామెంట్లు వస్తున్న విషయం తెలిసిందే. పలు వెబ్‌సైట్‌లలో ఈ సినిమాకు నెగిటివ్ రివ్యూలు వచ్చాయి. దీంతో తాజాగా ప్రెస్ మీట్ పెట్టిన నాగవంశీ.. మీడియా జర్నలిస్ట్‌లతో పాటు రివ్యూలు ఇచ్చే పలు వెబ్‌సైట్‌లపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఆ సినిమాకు తక్కువ కలెక్షన్లు వచ్చాయని అంటున్నారు. వారికి నేను సమాధానం చెప్పాలి అనుకుంటున్నా. ఎవరికి తక్కువ కలెక్షన్లు వచ్చాయి అనిపిస్తుందో నా దగ్గరికి రండి వారికి అసలు కలెక్షన్లు చూపిస్తాను. ఇదేమైన పెద్ద హీరో సినిమానా కలెక్షన్లు రాకున్న బయట హౌస్‌ఫుల్ బోర్డ్ పెట్టడానికి.. నాకు అలాంటి అవసరం కూడా లేదు. సినిమా ఆడుతున్నప్పుడు.. ఎందుకు సపోర్ట్ చేయడం లేదు. ఎందుకు నెగిటివ్ రివ్యూలు రాస్తున్నారు. నా మీద అంత పగ ఉంటే దమ్ముంటే నా సినిమాలు బ్యాన్ చేసి చూపించండి. నా సినిమా ఆర్టికల్స్ రాయకండి. నా దగ్గర యాడ్ తీసుకోకండి. అప్పుడు నేను కూడా చూపిస్తాను నా సినిమాను ఎలా ప్రమోట్ చేసుకోవాలో అంటూ నాగవంశీ చెప్పుకోచ్చాడు.





# ఇండస్ట్రీలో అలాంటి వాళ్లకే అవకాశాలు

## : పాయల్ రాజ్ పుత్ ఆవేదన

ఆర్‌ఎక్స్100 సినిమాతో ఒక్కసారిగా వెలుగులోకి వచ్చిన పాయల్ రాజ్ పుత్... ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించినా ఆశించిన స్థాయిలో గుర్తింపు తెచ్చుకోలేకపోయింది. ఈ నేపథ్యంలోనే ఆమె చేసిన ట్వీట్ చర్చనీయాంశంగా మారింది. "నటులుగా కెరీర్ ప్రారంభించడం చాలా కష్టం. ప్రతిరోజూ ఏదో ఒక అనిశ్చితి వెంటాడుతూనే ఉంటుంది. బంధుప్రీతి, వివక్ష రాజ్యమేలుతున్న ఈ ప్రపంచంలో టాలెంట్ ఉన్నా నిరూపించుకోవడం కష్టంగా మారుతోంది" అని పాయల్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇండస్ట్రీలో పేరున్న కుటుంబాల నుంచి వచ్చిన వారికే అవకాశాలు దక్కుతున్నాయని, టాలెంట్ ఉన్నా సరైన గుర్తింపు లభించడం లేదని ఆమె పరోక్షంగా వ్యాఖ్యానించింది. "ఆధిపత్య ధోరణులు ఎక్కువగా ఉండే ఈ (సినీ) ప్రపంచంలో నా శ్రమ, అంకితభావం నిజంగా ఫలితాన్నిస్తాయా అని ప్రశ్నించుకున్నప్పుడు... ఏమో అనే సందేహం కలుగుతుంది. బాగా పేరుప్రఖ్యాతులు కలిగిన ఇంటి పేర్లు కలిగిన వారికి, సమర్థులైన ఏజెంట్లు ఉన్నవారికి అవకాశాలు వెళ్లడాన్ని గమనించాను. నా ప్రతిభతో నేను ఇక్కడ నెగ్గుకురాగలనా అని ఆలోచిస్తుంటాను. అందుకే నటులుగా ఉండడం కంటే కఠినమైన కెరీర్ మరొకటి ఉండదేమో! ప్రతి రోజూ అనిశ్చితే! ఎందుకంటే ఇక్కడ బంధుప్రీతి, పక్షపాతం అనే అంశాలు ప్రతిభను తెరమరుగు చేస్తుంటాయి" అని పాయల్ రాజ్ పుత్ సోషల్ మీడియాలో ఆవేదన వ్యక్తం చేసింది. కాగా, నెటిజన్లు పాయల్ రాజ్ పుత్ కు మద్దతు పలుకుతున్నారు. ఇండస్ట్రీలో ఎవరి అండ లేకుండా వచ్చిన నటీనటులు తమ ప్రతిభను నిరూపించుకోవడానికి ఎన్నో అవరోధాలు ఎదుర్కొంటున్నారని, వారసులకు రెడ్ కార్పెట్ పరుస్తున్నారని పలువురు నెటిజన్లు సైతం కామెంట్ చేస్తున్నారు. అయితే, పాయల్ చేసిన ఈ వ్యాఖ్యలపై కొందరు సినీ విశ్లేషకులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. టాలెంట్ ఉంటే ఎవరి అండ లేకున్నా రాణించవచ్చని, అవకాశాలు రావడం అనేది వ్యక్తిగత నైపుణ్యంపై ఆధారపడి ఉంటుందని వారు అంటున్నారు.

# శోభితకు బంపరాఫర్


## తమిళ దర్శకుడు సినిమాలో అవకాశం

అక్కినేని కోడలు, నటి శోభితా ధూళిపాళ్ల బంపరాఫర్ కొట్టినట్లు తెలుస్తుంది. పెళ్లికి ముందు బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్ సినిమాలతో బిజీగా ఉన్న ఈ భామ నాగచైతన్యతో పెళ్లి అనంతరం కొద్దిరోజులు సినిమాలకు దూరంగా ఉన్న విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు మళ్లీ సినీ రంగంలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది ఈ భామ. తమిళ ప్రముఖ దర్శకుడు పా.రంజిత్ ఒక సినిమాను తెరకెక్కించబోతుండగా.. ఈ సినిమాలో హీరోయిన్‌గా శోభితా ధూళిపాళ్లకు అవకాశం దక్కినట్లు తెలుస్తుంది. తమిళ అగ్ర దర్శకుడిలలో పా.రంజిత్ ఒక్కడు. అట్టకత్తి మద్రాస్, కబాలి, కాలా, సర్పాట్ట పరంబరై, తంగలాన్ చిత్రాలతో తనకంటూ ప్రత్యేక ఇమేజ్‌ని సంపాదించుకున్నాడు రంజిత్. అయితే తంగలాన్ తర్వాత రంజిత్ వెట్టువం అనే ఒక ప్రాజెక్ట్‌ను తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ సినిమాలో దినేశ్ హీరోగా నటించబోతుండగా.. ఆర్య విలన్ పాత్రలో నటించనున్నాడు. అట్టకత్తి చిత్రం తరువాత వీరి కాంబోలో వస్తున్న రెండో సినిమా ఇది. అయితే ఈ సినిమాలోనే శోభితా ధూళిపాళ్లను హీరోయిన్‌గా తీసుకుంటున్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే శోభితకు ఇది మంచి అవకాశం అని చెప్పవచ్చు.



# విడుదలైన నాలుగురోజుల్లోనే 200 కోట్లు వసూలు

## ఎంపరాన్-2 రికార్డు



ఒకవైపు వివాదాలను ఎదుర్కొంటునే మరోవైపు బాక్సాఫీస్ వద్ద పరుగులు పెడుతుంది మలయాళ చిత్రం ఎల్ 2 ఎంపురాన్ . మలయాళీ సూపర్ స్టార్, నటుడు మోహన్‌లాల్ ప్రధాన పాత్రలో నటించగా.. మలయాళ నటుడు, దర్శకుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ఈ సినిమాకు దర్శకత్వం వహించాడు. మంజు వారియర్ , టోవినో థామస్ కీలక పాత్రల్లో నటించారు. మార్చి 27న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ఒకవైపు పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతునే మరోవైపు వివాదాల్లో చిక్కుకుంది. గుజరాత్ గోద్రా అల్లర్లకు సంబంధించి ఒక వర్గాన్ని అవమానకరంగా చిత్రీకరించే విధంగా ఈ చిత్రంలో సన్నివేశాలు ఉన్నాయని విమర్శలు వచ్చాయి. దీంతో ఈ వివాదంపై సెన్సార్ బోర్డ్ 17 కట్స్ చెప్పడంతో పాటు మోహన్‌లాల్ కూడా క్షమాపణలు తెలిపాడు. అయితే ఎన్ని వివాదాలు వచ్చిన కలెక్షన్స్‌లో మాత్రం తగ్గట్లేదు ఈ చిత్రం. విడుదలైన కేవలం నాలుగు రోజుల్లోనే ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రూ.200 కోట్లకు పైగా వసుళ్లను రాబట్టింది. దీంతో నాలుగు రోజుల్లోనే రూ.200 కోట్ల రాబట్టిన తొలి మలయాళ చిత్రంగా ఎంపురాన్ రికార్డు నమోదు చేసింది. ఇప్పటివరకు ఈ రికార్డు 'మంజుమ్మల్ బాయ్స్' సినిమా పేరిట ఉండగా.. తాజాగా ఈ రికార్డును అధిగమించింది.

# ప్రభుత్వం విద్యను అమ్మకానికి పెట్టడం బాధాకరం

## : దర్శకుడు వేణు ఊడుగుల

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) పరిధిలోని 400 ఎకరాల భూముల్లో పర్యావరణ విధ్వంసానికి తెగబడుతున్న రేవంత్ ప్రభుత్వంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ విధ్వంసంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు పలువురు రాజకీయ నాయకులు స్పందించారు. మరోవైపు కంచ గచ్చిబౌలి భూములను పరిరక్షించాలంటూ పెద్ద ఎత్తున విద్యార్థులు ఆందోళనకు దిగారు. హెచ్‌సీయూ మెయిన్ గేట్ వద్దకు చేరుకుని నిరసన తెలుపుతున్నారు. ఇదిలావుంటే తాజాగా ఈ వివాదంపై విరాట పర్వం సినిమా దర్శకుడు వేణు ఊడుగుల స్పందించారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ.. విశ్వవిద్యాలయ భూమి ప్రస్తుతం ఉన్న విద్యార్థులతో పాటు భవిష్యత్ తరాలకు చెందినది మాత్రమే కానీ అత్యధిక ధరకు చెల్లించే వారికి కాదు. ఈ విషయం పక్కన పెట్టి ప్రభుత్వం విద్యనే అమ్మకానికి పెట్టింది. ఇది అభివృద్ధి కాదు, ఇది మన భవిష్యత్తును తాకట్టు పెట్టడం. విద్యను అందించడానికి ఉన్న స్థలలాను అక్రమంగా అమ్మేస్తుంటే ఈ అన్యాయాన్ని చూస్తూ ఉండలేము. ఈ భూ కబ్జా ఆపాలంటూ వేణు కోరారు.



# 'హిట్-3' నుంచి కొత్త పోస్టర్...

# ఊరమాస్ లుక్‌లో కిర్రాక్‌గా నాని

నేచురల్ స్టార్ నాని, డైరెక్టర్ శైలేశ్ కొలను కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'హిట్: ది థర్డ్ కేస్'. మే 1న ఈ చిత్రం విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, టీజర్ మూవీపై అంచనాలను భారీగా పెంచేశాయి. తాజాగా ఈ సినిమాకి సంబంధించి సోషల్ మీడియా వేదికగా నాని మరో కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో చేతిలో స్టైలిష్‌గా గన్ పట్టుకుని సిగరెట్ కాలుస్తూ నాని ఊరమాస్ లుక్‌లో కిర్రాక్‌గా కనిపిస్తున్నాడు. ఈ పోస్టర్‌కు 'లోడెడ్ అండ్ కుక్‌డ్' అంటూ క్యాప్షన్ ఇచ్చి, మరో 30 రోజుల్లో హిట్-3 వస్తుందని పేర్కొన్నారు. ఇక ఈ సినిమాలో శైలేశ్ కొలను హీరో నానిని విభిన్నంగా చూపించబోతున్నారు. ఇప్పటికే కశ్మీర్ ప్రాంతంలో కీలక సన్నివేశాలు, యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరించారు. ఇందులో నాని పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ అర్జున్ సర్కార్ పాత్రలో కనిపించనున్నారు. నాని సొంత బ్యానర్ వాల్‌పోస్టర్ సినిమాతో కలిసి యునానిమస్ ప్రొడక్షన్స్ పతాకంపై ప్రశాంతి తిపిర్నేని నిర్మిస్తున్నారు. 'కేజీఎఫ్' ఫేమ్ శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది.

